జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | గురువారం 30 ఏప్రిల్ 2026 | సంపుటి : 16 | సంచిక : 277 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి బెయిల్‌పై విడుదల

- అక్రమ కేసులు పెట్టినా న్యాయస్థానంలో గెలిచేది ధర్మమేనని
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి వ్యాఖ్య



**యాలాల (ఏప్రిల్ 29) ప్రజా జ్యోతి :**

చంచల్‌గూడ జైలు నుంచి పైలట్ రోహిత్‌రెడ్డి విడుదల కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా,అక్రమ కేసులు పెట్టినా న్యాయస్థానంలో గెలిచేది ధర్మమేనని, ప్రజాక్షేత్రంలో కూడా విజయం సాధించేది బిఆర్ఎస్ పార్టీ, తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నాయకత్వమేనని బిఆర్ఎస్ పార్టీ యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.డ్రగ్స్ కేసులో బెయిల్‌పై విడుదలైన సందర్భంగా హైదరాబాద్‌లోని వారి నివాసంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమపై అన్యాయంగా కేసులు పెట్టి ఇరికించిన వారికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. త్వరలో తాండూర్ ప్రజా సమస్యలపై రోహిత్ రెడ్డి నాయకత్వంలో పోరాటం ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.

# యాలాల మండలంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మిక తనిఖీలు

### తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,ఇందిరమ్మ ఇళ్లు,ఎరువుల దుకాణం పరిశీలన

**యాలాల (ఏప్రిల్ 29): ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఇందిరమ్మ ఇళు ్ల,లక్ష్మీనారాయణపూర్ గ్రామంలోని అగ్రో రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణాన్ని పరిశీలించారు.తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్,తహసీల్దార్ వెంకట స్వామితో పరిపాలనా అంశాలపై సమీక్ష నిర్వహించారు.పెట్రోల్ బ్లాక్ మార్కెట్‌కు తరలింపులు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ా×=.ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు మండలంలోని రైతుల నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.





అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, కేంద్రానికి వచ్చే రోగుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఫార్మసీ గదిని పరిశీలించి ఔషధాల నిర్వహణ,రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటిని సందర్శించిన కలెక్టర్, లబ్ధిదారుతో మాట్లాడి గృహ నిర్మాణం, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.. అనంతరం లక్ష్మీనారాయణపూర్ గ్రామంలోని అగ్రో రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఎరువుల నిల్వలు,విక్రయ విధానం, ధరల పట్టిక,స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు.రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే విక్రయాలు జరపాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు.ఎరువుల కొరత లేకుండా సరిపడా నిల్వలు ఉంచాలని,రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఏఓ రాజరత్నం,యాలాల గ్రామ సర్పంచ్ శివయ్య,తహసీల్దార్ వెంకట స్వామి,ఎంపీడీఓ శ్రీనిజ,డీటీ కిరణ్ కుమార్, మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి,మండల వ్యవసాయాధికారి శ్వేత, ఎంపీవో ఆనంద్ రావు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది శ్రీను,మమత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,అక్బర్ బాబా వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు ఒకరు మృతి ఇద్దరికీ గాయాలు

-ఓ వ్యక్తి రెండు కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు, -ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు స్థానికులు

**పెద్దేముల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :-**





వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కొండాపూర్ గ్రామ చివర్లో బుధవారం పిడుగు పడి ఓ వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దేముల్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కోడి ఆనందం, ఏర్పుల, జాను,నీరటి నర్సింలు ముగ్గురు రైతులు మేకలను మేపడానికి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారని చెప్పారు. అయితే బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా గ్రామానికి చెందిన మొగులమ్మ పొలం వద్ద గల ఓ చింత చెట్టు వద్దకు వెళ్లారని చెప్పారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో ఆకాశంను పిడుగు పడడంతో అక్కడే ఉన్న కోడి ఆనందం అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరిలో ఏర్పుల జాను కు రెండు కాళ్లు చేతులకు బలమైన గాయాలు కాగా నీరటి నర్సింలు అనే వ్యక్తికి కాళ్లు చేతులకు గాయాలైనట్లు చెప్పారు. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్దేముల్ పోలీసులకు సమాచారం అందించిన్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పెద్దేముల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులను చేపట్టాలి

- పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :**

పాపిరెడ్డి నగర్ లో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. ఇటీవల ప్రారంభమైన డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం జలమండలి డిజిఎం శ్రీనివాస రాజు, మేనేజర్ అనిల్ తదితరులతో కలిసి చంద్రారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో కే. యాదగిరి, పి.శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యు.జి. డి సూపర్వైజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఎమ్మెల్యే శ్రీగణేష్ సమీక్ష సమావేశం

మే 1 నుంచి ప్రారంభమయ్యే సర్ ప్రక్రియపై కార్యకర్తలకు దిశానిర్దేశం



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):**

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తన కార్యాలయంలో కీలక సమావేశాన్ని నిర్వహించారు. మే 1వ తేదీ నుంచి ఎలక్షన్ కమిషన్ చేపట్టనున్న ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ, నియోజకవర్గానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ పై ప్రజల్లో కొన్ని అపోహలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయడం కోసం కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇంటింటికి వచ్చేటప్పుడు సరైన సమాచారం అందించేలా సమన్వయం చేయాలని, నిజమైన ఓటర్లు ఎవరూ జాబితా నుంచి తొలగిపోకుండా కచ్చితంగా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో శాంసన్ రాజు, సదానంద్, బల్వంత్ రెడ్డి, జమీల్, బాలరాజు, సునీల్, హరి కృష్ణ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్ల వివాహానికి రూ.10వేలతో కనుక అందజేత



**తలకొండపల్లి ఏప్రిల్29 (ప్రజాజ్యోతి);**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఆడపిల్ల వివాహానికి ఆడపడుచుగా అండగా రాంపూర్ గ్రామ సర్పంచ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో (మెనుపెస్టులో భాగంగా)ఇచ్చిన మాట ప్రకారంగా రెండవ పథకం కింద ఆడపడుచు పెళ్లి కానుక రూ.10 పదివేల రూపాయలు ప్రకటించారు.ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన సంగాయిపల్లి గ్రామ వాస్తవ్యులు బొల్గాం పద్మ శ్రీనివాస్ గౌడ్ యొక్క ఎకైక కూతురు వివాహ కానుకగా రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ తను ఇచ్చిన మాట ప్రకారం పెళ్ళి కానుకగా రూ. 10వేలతో పాటు చీరే సారెను కానుకగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్మరి, యాదయ్య వార్డు సభ్యులు పెరుమాళ్ళ నరేష్,పబ్బ రమేష్,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జిల్లెల్ల విష్ణువర్ధన్ రెడ్డి,పబ్బ సంపత్ కుమార్,చిల్కం శేఖర్ రొయ్యల రమేష్ తోపాటు ఆనంద్ గౌడ్,కేశవులుగౌడ్, నాగరాజ్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ లచ్చినారి గ్రామ పెద్దలు, యువకులు తదితరులున్నారు.

## కూకట్ పల్లి రామాలయం వద్ద 27 అడుగుల ఏకశిల శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపన మహోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్





**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి రామాలయం వద్ద 27 అడుగుల ఏకశిల శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గ్రామ ప్రజలచే విగ్రహమూర్తులకు క్షీరాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ 440 ఏళ్ల చరిత్ర గల ఈ కూకట్ పల్లి రామాలయం వద్ద శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపనతో కూకట్ పల్లి దేదీప్యమానంగా వెలుగుతోందని, గ్రామస్తులు సహకారంతో ఈ కూకట్ పల్లి రామాలయాన్ని పునర్నిర్మించుకుని ఆ సీతారామ చంద్రులు ఆశీస్సులు పొందామని... ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో పల్లెలు పాడిపంటలతో కళకళలాడుతూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవాలయము చైర్మన్ ఎన్. శ్రీనివాస్ రావు, (చిన్న తులసి) నియోజక వర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, తూము శ్రావణ్ కుమార్, పండాల సతీష్ గౌడ్, పగుడలా శిరీష బాబురావు,, మహేశ్వరీ శ్రీహరి, మాజీ చైర్మన్స్, నాయకులూ , మహిళలు భారీగా పాల్గొన్నారు.

## రామంతపూర్ సత్యదేవుని ఆలయంలో అపశృతి.

- నేలకొరిగిన ధ్వజస్తంభం అప్రమత్తమైన భక్తులు ఊపిరి పీల్చుకున్న పూజారులు
- పురాతన ధ్వజస్తంభం కావడం చేత జరిగిన ప్రమాదం



**ఉప్పల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి**



రామంతపూర్ ఇందిరానగర్ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో అపశృతి చోటు చేసుకుంది. బుధవారం ఉదయం ఆలయంలోని భారీ ధ్వజస్తంభం విరిగిపోయి కిందపడిన సంఘటన చోటు చేసుకుంది. అదృష్టవశాత్తు విరిగి పడిన ప్రాంతంలో భక్తులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంత పెద్ద సంఘటన జరిగిన ఆలయ చైర్మన్ గాని ఈవో గాని పర్యవేక్షించే గుమాస్తా గాని ఆలయంలో లేకపోవడం వల్ల విమర్శలకు దారి తీస్తుంది. ఉదయం 6 గంటల నుంచి ఆలయంలో విధులు నిర్వహించ వలసిన కొంతమంది సిబ్బంది సరైన సమయానికి డ్యూటీకి రాకుండా తమ ఇష్టం వచ్చిన రీతిలో వస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.

# పంట మార్పిడి తప్పనిసరి

- రైతులుయూరియావాడకాన్ని తగ్గించాలి
- ప్రకృతిని కాపాడండి
- ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే పరిమిళ







**బషీరాబాద్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:** పంట మార్పిడి తప్పనిసరి చేయాలని రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలి ప్రకృతిని కాపాడండి అని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె పరిమిళ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం, తాండూరు వారి ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు" కార్యక్రమం బషీరాబాద్ మండలంలోని కాశీంపూర్ గ్రామ రైతు వేదికలో బుధవారం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. కె. పరిమళ మాట్లాడుతూ రైతులు అధికంగా యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచించారు. యూరియా అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని దీర్ఘకాలిక ఉత్పాదకత తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే మార్కెట్లో గిరాకి ఉన్న వరి రకాలు సాగు చేసి అధిక ఆదాయం పొందాలని రైతులకుసూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ రాజా రత్నం మాట్లాడుతూ రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని సూచించారు. అధిక రసాయనాల వాడకం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. పురుగుల మందుల ప్రభావం వల్ల రైతులకు మేలు చేసే వానపాములు మరియు మిత్ర పురుగులు కూడా నశిస్తున్నాయని తెలిపారు. అలాగే పంట మార్పిడి తప్పని సరిగా చేసుకోవాలని సూచించారు.సహాయ వ్యవసాయ సంచాలకులు కొమరయ్య మాట్లాడుతూ నీటి నిర్వహణలో భాగంగా వరి సాగులో ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్ (ఎ డబ్ల్యూ) పద్ధతిని అనుసరించడం ద్వారా సాగునీటిని ఆదా చేయవచ్చని తెలిపారు. అలాగే స్ప్రింక్లర్ మరియు డ్రిప్ ఇరిగేషన్ వంటి బిందు సేద్య పద్ధతులను అవలంబించి నీటిని సంరక్షించాలని సూచించారు. ఆత్మ కమిటి చైర్మన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంలో భాగంగా మక్కిన పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్, జీవనఎరువులువినియోగించాలని సూచించారు. పంటలను కాపాడటానికి వేపనూనె స్ప్రే, రసం పిల్చు పురుగులకు జిగురు అట్టలు అమర్చడం వంటి సహజ పద్ధతులను వినియోగించి రసాయన రహిత పంటలను పండించాలని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి ఎన్ .అనిత మాట్లాడుతూ శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను పాటించి ఆర్థికంగా ఎదగాలన్నారు.అలాగే రైతు రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేసుకోవాలని చెప్పారు.వానాకాలం లో సాగు చేసే పంటలలో వచ్చే చీడ పిడలకు నివారణ చర్యలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్స్ సల్మాన్ , కేశవ కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు సౌమ్య ,సామ్యేల్ ,వసీం,ప్రవీణ్ ,విజయ్,నవీన్, వివిధ గ్రామల సర్పంచ్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన కృష్ణవేణి కాన్సెప్ట్

-592 మార్కులతో ప్రభంజనం

-హర్షం వ్యక్తం చేసిన పాఠశాల నిర్వాహకులు

-క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఏకైక పాఠశాల కృష్ణవేణి కాన్సెప్ట్

-పాఠశాల నిర్వాహకులు ప్రశాంత్, సతీష్ కుమార్





**తాండూరు ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో కొనసాగుతున్న కృష్ణవేణి కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. దీంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పాఠశాలకు చెందిన ఓ విద్యార్థి 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి హౌరా అనిపించింది.

బుధవారం నాడు విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక పాఠశాలగా కృష్ణవేణి కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల నిలిచిందని పాఠశాల నిర్వాహకులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు ప్రశాంత్, సతీష్ మాట్లాడుతూ విద్యాశాఖ విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రుల కృషి ఫలితం ఎంతగానో ఉందని గుర్తు చేశారు. మొత్తం 72 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలలో భాగంగా 2025- 26 విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయి టాపర్ గా ఓ విద్యార్థి 592 మార్కులు సాధించగా మరో 50 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించినట్లు చెప్పారు. పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ప్రణాళిక బద్ధంగా చేసిన బోధన విధానమే 100 శాతం ఉత్తీర్ణతకు నిదర్శనమన్నారు. ఫలితాల విడుదల అనంతరం విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు చెప్పారు.

## పది ఫలితాలలో తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

-ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

-విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి







**తాండూరు ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు 10 ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 -26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలలో 102 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో బాలురు 62 మంది బాలికలు 40 మంది పరీక్షలు రాశారని చెప్పారు. అందులో 53 మంది బాలురు 39 మంది బాలికలు ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. పాఠశాలకు చెందిన ఎం శ్రీదేవి అనే విద్యార్థిని అత్యధికంగ 502 మార్కులు సాధించి టాపర్ గా నిలిచిందని చెప్పారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ఉందని చెప్పారు. అదేవిధంగా విద్యా ప్రణాళికతో పాటు క్రమశిక్షణలో కూడ మా పాఠశాల ఆదర్శమేనని గుర్తు చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో పాఠశాల అధ్యాపకులతో పాటు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు శు భాకాంక్షలు చెప్పారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ - ఇంటింటికీ బూత్ అధికారులు

తప్పుల నివారణకు ఓటర్ల సహకారం కోరిన తహసిల్దార్

**పరిగి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** పరిగి నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ కోసం ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కొనసాగుతోంది. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, ఒకే వ్యక్తి పేర్లు పలు చోట్ల నమోదైన అంశాలను సవరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం అమలు చేయబడుతోంది. ఇందులో భాగంగా బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఓటరు ఇంటిని సందర్శిస్తూ వివరాలను సేకరిస్తున్నారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని, అవసరమైన మార్పులు చేయించుకోవాలని అధికారులు సూచించారు.

ఏదైనా కారణంతో బూత్ అధికారి ఇంటికి రాకపోతే, ఓటర్లు స్వయంగా తమ కుటుంబ సభ్యుల ఓటరు వివరాలతో సంబంధిత అధికారిని సంప్రదించాల్సిందిగా కోరారు. ఓటర్ కార్డు వివరాలను ఓటర్ల జాబితాతో సరిపోల్చుకోవడం ప్రతి ఓటరు బాధ్యతగా భావించి, ఈ కార్యక్రమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సహాయ ఎన్నికల నమోదు అధికారి ఽ తహసిల్దార్ తెలిపారు.

## రెండో దశ జనగణన శిక్షణ పూర్తి

మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది






**పరిగి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** పరిగి గ్రామీణ ప్రాంతానికి సంబంధించిన రెండో దశ జనగణన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. స్థానిక జెడ్‌పిహెచ్ఎస్ నెం.1 పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణలో గణన సిబ్బంది, పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛార్జ్ అధికారి/తహసీల్దార్ వెంకటేశ్వరి, అదనపు ఛార్జ్ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ పర్యవేక్షణలో శిక్షణ జరిగింది. క్షేత్రస్థాయి శిక్షణా సిబ్బంది రాజేష్ రాథోడ్, బి. శ్రీనివాస్ మార్గదర్శకత్వం అందించారు. అదేవిధంగా జనగణన ఛార్జ్ క్లర్క్ లక్ష్మీకాంత్ రెడ్డి, టి.ఎ. సంతోషిని తదితరులు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చరిత్రతో నైపుణ్యం కలయిక: హెరిటేజ్ కలెక్షన్‌ను ఆవిష్కరించిన రాయల్ ఎన్‌ఫీల్డ్




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** రాయల్ ఎన్‌ఫీల్డ్ నేడు తన హెరిటేజ్ కలెక్షన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.ఇది ఒక ప్రీమియం లైఫ్‌స్టైల్ దుస్తుల శ్రేణి కాగా,ఇది బ్రాండ్ 125 ఏళ్ల చరిత్రను ఆధునిక వార్డ్‌రోబ్‌లోకి తీసుకువస్తుంది. కంపెనీ మోటార్‌సైక్లింగ్, మూలాల నుంచి ప్రేరణ పొందిన ఈ కలెక్షన్,ఆర్కైవల్ లోగోలు, జాగ్రత్తగా ఎంపిక చేసిన ఫ్యాబ్రిక్‌లు, బహుముఖ సిల్హౌట్‌లను మిళితం చేసి,మన్నికైన, ప్రస్తుత కాలానికి సరిపోయే దుస్తులను ఉత్పత్తి చేసి అందిస్తుంది.నగరం కోసం నిర్మించబడి,చరిత్రలో పాతుకుపోయిన హెరిటేజ్ కలెక్షన్, రాయల్ ఎన్‌ఫీల్డ్ నైపుణ్యం,ప్రయోజనం, ఆలోచనాత్మకమైన డిజైన్ తత్వాలను ప్రతిబింబిస్తుంది.మన్నిక,ఆకృతి, కదలిక కోసం కాటన్ ట్విల్స్,కాన్వాస్ మిశ్రమాలు,సాగే గుణం ఉన్న మెటీరియల్స్‌ను ఎంపిక చేశారు.తద్వారా ఈ దుస్తులు ఆధునిక పట్టణ జీవితానికి అనువుగా ఉంటూనే,బ్రాండ్ ఆచరణాత్మక స్ఫూర్తికి కట్టుబడి ఉంటాయి. సిల్హౌట్‌లు రిలాక్స్డ్ నుంచి మరింత నిర్మాణాత్మక రూపాల వరకు ఉంటాయి.ఇవి కదలిక స్వేచ్ఛను దృశ్య నిష్పత్తితో సమతుల్యం చేస్తూ, ఒక శతాబ్దపు యాంత్రిక కచ్చితత్వాన్ని రోజువారీ దుస్తులుగా మార్చుతాయి. ఈ కలెక్షన్‌లో, సహజమైన రంగుల పాలెట్ ద్వారా చారిత్రక లోగోలు సూక్ష్మంగా కనిపిస్తాయి.ఇందులో 1910 నాటి ఫిరంగి లోగో, 1893 నాటి "మేడ్ లైక్ ఎ గన్" నినాదం, 1969 నాటి సిరీస్ ×× ఇంటర్‌సెప్టర్ ట్యాంక్ బ్యాడ్జ్‌లను వస్త్రాలపై నేయడం, ఉబ్బెత్తుగా చెక్కడం లేదా ముద్రించడం చేశారు. ఇవి రాయల్ ఎన్‌ఫీల్డ్ యాంత్రిక ఆవిష్కరణను, మోటార్‌సైక్లింగ్ వారసత్వంతో ఒక స్పష్టమైన అనుబంధాన్ని అందిస్తాయి. ఈ సూచనలు, ఆధునిక ధారణీయతను, సౌందర్య సంయమనాన్ని పాటిస్తూనే,ఈ వస్త్రాలకు చారిత్రక సందర్భాన్ని జోడించి వాటిని సుసంపన్నం చేస్తాయి.రాయల్ ఎన్‌ఫీల్డ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ యద్విందర్ సింగ్ గులేరియా మాట్లాడుతూ...రాయల్ ఎన్‌ఫీల్డ్ శతాబ్దానికి పైగా వారసత్వాన్ని దుస్తుల రూపంలో తీసుకురావడమే హెరిటేజ్ కలెక్షన్.ఫ్యాబ్రిక్ ఎంపిక, సిల్హౌట్ నుంచి ఆర్కైవల్ లోగోల ఏకీకరణ వరకు ప్రతి అంశం, బ్రాండ్ డిజైన్ లాంగ్వేజ్ నుంచి నేరుగా ప్రేరణ పొందింది.ఇది సంవత్సరాల తరబడి కచ్చితత్వం,దృఢత్వం, ఆలోచనాత్మకమైన హస్తకళతో నిర్మించిన వారసత్వానికి నివాళి. ఈ వస్త్రాలు కేవలం గతానికి ప్రతిధ్వనులు మాత్రమే కాదు.ఇవి చురుకైన, ఉద్దేశపూర్వకమైన, సమకాలీన వ్యాఖ్యానాలు. ఇవి ప్రజలు రాయల్ ఎన్‌ఫీల్డ్ వారసత్వంతో అర్థవంతమైన రీతిలో మమేకమయ్యేలా చేస్తాయి.రైడర్లు, స్టైల్ ప్రియుల కోసం ఒకేలా రూపొందించబడిన ఈ కలెక్షన్, హస్తకళను స్పష్టమైన లక్ష్యంతో మిళితం చేస్తుంది. శుద్ధమైన డిజైన్‌కు విలువ ఇచ్చే వారి కోసం వారసత్వ కథను చెప్పేలా ప్రతి డిటెయిల్‌ను జాగ్రత్తగా రూపొందించాము అని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ సత్తాచాటిన విద్యార్థినులు

**బషీరాబాద్ మండలంలో పదవ తరగతిలో టాపర్గా**

**చావన్ యువరాజ్ 547 మొదటి స్థానం**

**పి దీపిక 536 రెండవ స్థానం**

**ఎస్ అమూల్య531 మూడవ స్థానం**

**492మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 431మంది విద్యార్థులు పాసయ్యారు,**

**మండల్ పర్సంటేజ్ 87.6 శాతం ఉత్తీర్ణత**



Chavan Yuvraj X E/M Marks 547/600ZPHS GOTTIGA KHURD



EM 2nd Topper Peddagolla Deepika



EM 3rd Topper Sulegam Amulya

**బషీరాబాద్ ఏప్రిల్ 29ప్రజా జ్యోతి :**2026 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బషీరాబాద్ మండల్ ఇంగ్లీష్ మీడియం టాపర్గా చావన్ యువరాజ్ 546 గొట్టిగ కుర్దుస్కూల్,రెండవస్థానం పి దీపిక 536జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ బషీరాబాద్,ఎస్ అముల్ 531 జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ బషీరాబాద్, తెలుగుమీడియం విద్యార్థులు ఎం స్వర్ణలత 541 జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ బషీరాబాద్, జై సుజాత 535 జడ్పిహెచ్ఎస్ నవల్గా, మయూరి 530 జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ బషీరాబాద్,అనే విద్యార్థు టాపర్గానిలిచారు, 87.6 శాతం రావడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం బుధవారం రోజు పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల చేసింది,ఈ పరీక్ష ఫలితాల్లో గవర్నమెంట్ పాఠశాలలో చదువుతున్న గ్రామీణ ప్రాంతానికి చెందిన మట్టిలో మాణిక్యం నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు,బషీరాబాద్ మండల్ టాపర్గావచ్చిన విద్యార్థులకు మండల విద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయులు, టీచర్లు, అభినందించారు, పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు 492 మంది, ఉత్తీర్ణత సాధించినవారు విద్యార్థులు 431

బషీరాబాద్ మండలంలో గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మంచి ఫలితాలు వచ్చినందుకు విద్యార్థి తల్లిదండ్రులు మండల ప్రజలు మండల విద్యాధికారికి, ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తాండబండ్ హనుమాన్ దేవాలయంలో నూతన నిర్మాణ పూజలు ఘనంగా నిర్వహణ

మాజీ కంటోన్మెంట్ ఉపాధ్యక్షుడు సదా కేశవ రెడ్డి





**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** న్యూ త్రెషోల్డ్ పూజ కార్యక్రమంలో భాగంగా తాండబండ్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి, శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కంటోన్మెంట్ వైస్ ప్రెసిడెంట్ సదా కేశవ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజల్లో చేశారు.పారంపర్య విధానాలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎండోమెంట్స్ శాఖ అధికారులు కూడా హాజరయ్యారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరేందర్‌తో పాటు శాఖ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి సంబంధించి చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీమ్ ఎస్ కే ఆర్ సభ్యులు, స్థానిక భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వానిది






- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి

**బషీరాబాద్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :**ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కల్పించడం ప్రజా ప్రభుత్వ బాధ్యత అని ప్రతి పేదవాడికి గృహావసతి కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం, ఇందర్ చేడ్ గ్రామంలో మండిగి రమేష్ , కాశీంపూర్ పట్లోళ్ల చంద్రకళ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో రిబ్బెన కట్ చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఈ సందర్భంలో ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంతింటి కలలు నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఆనంద వ్యక్తం చేస్తు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని సంతోష వ్యక్తం చేసిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ మాధవరెడ్డి, ఏం సి వై చైర్మన్ చందర్ నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, శానప్ప, నర్సింలు, వివిధ గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**పరిగి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలో పదో తరగతి ఫలితాలు విడుదల కావడంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించి ముందంజలో నిలిచారు. రూప్‌ఖాన్‌పేట్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన పల్లవి 575 మార్కులతో మండల టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు పొందింది. ఆమె తరువాత స్నేహ రాపోల్ (జడ్పీహెచ్ఎస్) 546 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలవగా, సుల్తాన్పూర్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన అబ్దుల్ వహబ్ 542 మార్కులతో మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు.

ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి (యంఈఒ) అంజయ్య అభినందించారు. అలాగే, విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో ఉన్నత ఫలితాలు సాధించగలరని ఈ ఫలితాలు నిరూపించాయని ఆయన తెలిపారు.పరిగి మండలం పదో తరగతి ఫలితాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలు ముందంజలో నిలిచాయి. రెసిడెన్షియల్ పాఠశాలల్లో 330 మందిలో 323 మంది ఉత్తీర్ణులు కావడంతో 97.87% ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేట్ పాఠశాలలు 460 మందిలో 443 మంది ఉత్తీర్ణులతో 96.33% ఉత్తీర్ణత సాధించాయి.
అయితే ప్రభుత్వ పాఠశాలల్లో 649 మందిలో 478 మంది మాత్రమే ఉత్తీర్ణులు కావడంతో 73.65% ఉత్తీర్ణత నమోదైంది.


3వ స్థానం
అబ్దుల్ వహాబ్ 542 జడ్పిహెచ్ఎస్ సుల్తాన్‌పూర్


2వ స్థానం స్నేహ 546
జడ్పిహెచ్ఎస్ రాపోల్


మొదటి స్థానం జి పల్లవి 575
జడ్పిహెచ్ఎస్ రూప్‌ఖాన్ పేట్

## మొదటి సంవత్సర వివాహ వేడుకలలో పాల్గొని వధు వరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బార్వాది నరేందర్ రెడ్డి

**నవపేట్ ఏప్రిల్ 29 ((ప్రజాజ్యోతి) :** నవాబుపేట్ మండల పరిధిలోని ఎకమామిడి గ్రామంలో వధు వరులను ఆశీర్వదించిన గ్రామ మాజీ ఎంపీటీసీ పురుషోత్తం చారి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నరేందర్ రెడ్డి. మంజుల. వార్డు మెంబర్లు రాధిక గోపాల్, బద్రి, వీరితోపాటు పళ్ళు కార్యకర్తలు నాయకులు పాల్గొని మొదటి పెళ్లి రోజు జరుపుకున్న మధువరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో. సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,పార్టీ నాయకులు ముక్కు రవికుమార్, ముక్కు నర్సింగరావు, డీలర్ శ్రీనివాస్, పత్తి రాజు, షేక్ సర్వర్, సాజిత్, బట్ట రవి, ముక్కు కుమార్, గడ్డం రాజేందర్, ముక్కు కుమార్, యూనిస్, సుందర్ రాజ్, మహేందర్, ప్రభు, సలావుద్దీన్, ముక్కు ప్రసాద్, తల్లిదండ్రులు. పన్నెల కిష్టయ్య నాగమణి, సుందర్ రాజ్ వినోద, ఆర్ కృష్ణ కవిత, రమేష్ విజయ, ప్రమోద్ కుమార్ సుస్మిత,తదితరులు పాల్గొన్నారు.




## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కొత్తూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ కుటుంబ సభ్యులు



**కొత్తూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కొత్తూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేంకటేశ్వరుడి కృపా కటాక్షాలతో సర్పంచిగా గెలుపొందానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నామన్నారు.పెంజర్ల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ ఏడుకొండల స్వామిని కోరుకున్నానని ఆయన వెల్లడించారు.

## కొత్తూర్ మండల్ టాపర్ గా కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ.

**కొత్తూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కృష్ణవేణి హై స్కూల్ టెన్త్ క్లాస్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచింది.ఈ సంవత్సరం విడుదలైన ఫలితాల్లో హన్సిత 568/600 మండల్ టాపర్ రాగా కళ్యాణి 558/600 అలాగే అక్షయ 557/600 వచ్చాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుశీల మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.వివరాల ప్రకారం,పలువురు విద్యార్థులు ఉత్తమ గ్రేడ్‌లతో ఉత్తీర్ణత సాధించారు.ఉపాధ్యాయుల ఫలితమే అని అన్నారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ,వారి కష్టపడి చదివిన ఫలితమే ఈ విజయం అని అన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు చదువుల్లో మరింత విజయాలు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.








## బస్తీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట పర్యటన

- వార్డు 2 రసూల్‌పురలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీగణేష్




**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** బస్తీ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేపట్టిన నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ శ్రీగణేష్ బుధవారం వార్డు 2 రసూల్‌పురలో విస్తృతంగా పర్యటించారు. అర్జున్ నగర్, బీరప్ప దేవాలయం, మార్కండేయ టెంపుల్ పరిసర ప్రాంతాల్లో సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా బస్తీ వాసుల నుంచి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు ఇతర ప్రాథమిక సౌకర్యాలపై ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను అక్కడికక్కడే తెలుసుకొని పరిష్కరించడమే నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాండూరు బిసి బాలుర వసతి గృహం లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

-విద్యార్థులను అభినందించిన వసతి గృహం వార్డెన్ శ్రీశైలం




**తాండూరు ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలోని 12 విద్యార్థులు 2025- 26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా మొత్తం విద్యార్థులలో 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ శ్రీశైలం మాట్లాడుతూ వసతి గృహంలో ఉన్న 12 మంది విద్యార్థులలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం చాల సంతోషకారం అన్నారు. అందులో కే మోహన్ అనే విద్యార్థి 600 మార్కులకు గాను 491 మార్కులు సాధించగా, డి మోనోజ్ కుమార్ 474 మార్కులు,పి నవీన్ అనే విద్యార్థి 470 మార్కులు,ఎ వరుణ్ అనే విద్యార్థి 461 మార్కులు సాధించినట్లు చెప్పారు. వసతి గృహంలో ఉన్న ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతోనే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని చెప్పారు.

## దౌల్తాబాద్ మండలంలో 94.85 శాతం ఉత్తీర్ణత






**దౌల్తాబాద్ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ):** కొడంగల్ నియోజకవర్గం లో పదవ తరగతి ఫలితాల్లో దౌల్తాబాద్ మండలం తన ప్రత్యేకతను చాటుకుంది. మండల వ్యాప్తంగా మొత్తం 330 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 313 మంది విజయకేతనం ఎగురవేశారు. కేవలం 17 మంది విద్యార్థులు మాత్రమే తృటిలో ఉత్తీర్ణతను కోల్పోయారు. జడ్పీహెచ్ఎస్ దౌల్తాబాద్ ఆలేటి బిందు 600/538, మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. అలాగే రెండవ స్థానం లో దౌల్తాబాద్ జి. దీపక్ రెడ్డి 600/531 మూడవ స్థానం లో ఎం సింధు బలంపేట్ 600/523 మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. కేజీబీవీ పాఠశాల 35 మందికి 35 మందిని ఉత్తీర్ణులను చేసి 100 శాతం ఫలితాలతో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బలంపేట 97 శాతం, చెల్లపూర్ 94.5 శాతం, దౌల్తాబాద్ 92.80 గోక పసల బాద్ 94.00 బిచ్చాల్ 91.30 చంద్రకల్ 94.00 శాతం ఉత్తీర్ణతతో మెరుగైన ప్రదర్శన చేశాయి.

## బెయిల్ పై విడుదలైన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

-హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసిన బిఆర్ఎస్ శ్రేణులు



**తాండూరు ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:-** తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో తాండూరుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరిపేట వీరేందర్ రెడ్డి, పట్లోళ్ళ రామలింగారెడ్డి, సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి సమక్షంలో రోహిత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని మోహినాబాద్ ఫామ్ హౌస్ ఘటనలో జైలుకెళ్ళిన రోహిత్ రెడ్డి బుధవారం హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ పై విడుదలైన సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు చెప్పమని గుర్తు చేశారు. తాండూరు ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకుడు రోహిత్ రెడ్డి ఎప్పటికైనా తాండూరు ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని చెప్పారు.

## (Self Enumeration) విధానాన్ని ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని మోమిన్‌పేట్ తహశీల్దార్ రవీందర్ పిలుపు

(Self Enumeration) విధానాన్ని ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని మోమిన్‌పేట్ తహశీల్దార్ రవీందర్ పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ప్రజలే తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే ఈ సౌకర్యం ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవీందర్ మాట్లాడుతూ, "ప్రజలు ప్రభుత్వంపై ఆధారపడకుండా, స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చు. ఇది పారదర్శకతను పెంచడంతో పాటు, గణన ప్రక్రియను వేగవంతం చేస్తుంది" అని పేర్కొన్నారు. స్వీయ గణన కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, అందులో కుటుంబ పెద్ద మొబైల్ నంబర్‌తో ఞూ ద్వారా లాగిన్ అయి, జిల్లా, గ్రామం/పట్టణం, పిన్ కోడ్, ఇంటి లొకేషన్ వంటి వివరాలను నమోదు చేయాలని సూచించారు. గృహానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, వివరాలను సమర్పించిన తర్వాత ప్రత్యేకంగా SE ID లభిస్తుందని చెప్పారు. మే 11 తర్వాత ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ SE ID

## టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు



**బంట్వారం ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బంట్వారం మోడల్ పిఎం శ్రీ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్యూలా తెలిపారు, జి, శృతి 538/600 ఇ, చైత్ర రెడ్డి 527/600 మార్కులతో విద్యార్థులు సత్తా చాటాలని ప్రిన్సిపల్ బ్యూలా తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,,,87 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 80 మంది విద్యార్థులు పాస్ అయ్యారని 92 శాతము ఉత్తీర్ణత సాధించారని అన్నారు, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని అభినందించారు.

## మనస్థాపనికి గురై మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య.



**ధారూర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** మనస్థాపనికి గురై మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మండల పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది. ఎస్ఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని స్టేషన్ ధారూర్ గ్రామానికి చెందిన దేఘవత్ తులసి బాయి వికారాబాద్ హెడ్ క్వార్టర్లో విధులు నిర్వహిస్తుంది. వికారాబాద్ లో రూమ్ అద్దెకు తీసుకొని ఉంటుంది. తులసి అన్న రాజు లాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తాడు. రాజు తో పాటుగా పనిచేస్తున్న నల్గొండ జిల్లా మునుగోడు మండల కేంద్రానికి చెందిన పద్దుల మౌనిక అనే అమ్మాయిని రాజు, తన చెల్లితో పాటుగా సంవత్సరం కాలంగా రూమ్ లో పెట్టడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం రాజు మౌనిక కు గొడవ జరగగా మౌనిక తులసి రూమ్ నుండి వెళ్ళిపోయి. సోమవారం నాడు మౌనిక తన కుటుంబ సభ్యులతో వచ్చి వికారాబాద్ పోలీస్ స్టేషన్లో రాజు నన్ను కొన్ని రోజులుగా వెంటాడుతూ టార్చర్ చేస్తున్నాడని, అందుకు తులసి కూడా సహకరిస్తున్నట్లు పిర్యాదు ఇవ్వడంతో వికారాబాద్ పోలీస్ స్టేషన్ కి వెళ్ళిన తులసి నీ మౌనిక, అన్న అయిన మధు మరియు స్నేహితుడు శేఖర్ అను వ్యక్తులు తులసి నీ అంతు చూస్తాం, నీవు ఉద్యోగం ఎలా చేస్తావో అంటూ, నిన్ను బ్రతికనివ్వం అంటూ బెదిరించగా మనస్తాపానికి గురైన తులసి బుధవారం ఉదయం 09:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఇంట్లోనే ఉరివేసుకొని చనిపోయినట్లుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం

– కలెక్టర్ దీపక్ తివారి భరోసా



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** జిల్లాలో పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదని, వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పెట్రోల్ పంపుల యాజమాన్యంతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇంధన సరఫరా పరిస్థితి, ధరల ప్రదర్శన, వినియోగదారులకు అందిస్తున్న సేవల నాణ్యతపై సమగ్రంగా సమీక్షించారు. ఇంధన సరఫరా నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా స్టాక్ లోపాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలను స్పష్టంగా ప్రదర్శించడం, వినియోగదారులకు సరైన కొలతలతో ఇంధనం అందించడం తప్పనిసరి అని తెలిపారు. ఎటువంటి అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. అలాగే, జిల్లాలోని అన్ని పెట్రోల్ పంపుల వద్ద తహసిల్దార్, పోలీస్ సిబ్బంది కలిపి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వినియోగదారులకు మర్యాదపూర్వక సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఎటువంటి ఇంధన కొరత లేకుండా సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాము నాయక్, డీఎస్ఓ సుదర్శన్, ఆర్టీవో వెంకట్ రెడ్డి, పెట్రోల్ పంపుల యజమానులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు రక్షణే లక్ష్యం - బీఆర్ఎస్ బలోపేతానికి కట్టుబడి ముందుకు

డా. మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** బూత్ స్థాయిలో ఓటర్ల జాబితా పర్ఫెక్ట్ గా ఉండేలా చూసుకోవడం ప్రతి పార్టీ కార్యకర్త బాధ్యత అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే కే. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు వికారాబాద్‌లోని తన నివాసంలో మండల పార్టీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఏ ఒక్కరు తమ ఓటు హక్కును కోల్పోకుండా కృషి చేయాలని నాయకులకు సూచించారు. అలాగే, పార్టీ చేపట్టనున్న సమగ్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన అనంతరం కొత్త కమిటీల నియామకం జరుగుతుందని ఆయన తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామ స్థాయి నుంచి సంఘటితంగా పనిచేస్తేనే విజయాలు సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు.

## పదవీ ఉన్నా లేకున్నా ప్రజలతోనే ఉంటా

– పదవీ ముఖ్యం కాదు ప్రజాసేవే మా లక్ష్యం..
– పేదింటి ఆడపడుచుల వివాహానికి ఆర్థిక బరోస అందజేత
– రాంపూర్ కాంటెస్టడ్ సర్పంచ్ ముక్తాల అనంత నరసింహా గౌడ్





**తలకొండపల్లి,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన దన్నెడి జయమ్మ యొక్క చిన్న కూతురు అనురాధ వివాహం సందర్భంగా బుధవారం నాయకులతో కలిసి కాంటెస్టడ్ సర్పంచ్ ముక్తాల అనంత నరసింహా గౌడ్ రూ.10వేలతో పాటు చీరు సారేను అందజేయడం జరిగింది.అలాగే సంగాయపల్లి గ్రామంలో బుధవారం బోల్గాం పద్మ శ్రీనివాస్ గౌడ్ ఏకైక కూతురు వివాహానికి ఆడపడుచు కానుకగా చీరే సారేతో పాటు రూ.5వేల రూపాయలు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవీ ఉన్న లేకున్నా ప్రజలతోనే ఉంటానని తెలిపారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని ఏ ఆపద వచ్చిన నా వంత సహాయసహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్,జంగిలి,నాయకులు చిన్న హరిమోహన్ రెడ్డి,జంగయ్య,రవీందర్ రెడ్డి, శేఖర్,సుధాకర్, శ్రీను,యాదగిరి,వెంకటేష్, వినోద్,ప్రావీన్, శివ,గణేష్,సిద్దు సతీష్ మరియు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజా పాలన అవగాహన సదస్సు




**ఉప్పల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** :మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం, మల్కాజిగిరి ఉమెన్ సేఫ్టీ డి.సి.పి. టీ. ఉషా రాణి సూచనల మేరకు మల్కాజిగిరి ఏ.హెచ్.టి.యు. ఉప్పల్ పి.ఎస్. వారి ఆధ్వర్యంలో ఉప్పల్ పోలీసు స్టేషన్ పరిధిలో గల జి.హెచ్.ఎం.సి ఎ ఎం.ఆర్.ఓ ఆర్.టి.ఓ ప్రభుత్వ కార్యాలయాల్లో లో ప్రజా పాలన అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఏ.హెచ్.టి.యు. యస్.ఐ. యండి. ఖలీల్ అహ్మద్, ఉప్పల్, మహిళా.యస్.ఐ. సమత, ఐ.ఏ.యస్.ఐ. వెంకట్ రెడ్డి, మహిళా ఏ.యస్.ఐ. ఎన్. మీనా కుమారి హెడ్ కానిస్టేబుల్ మురలి, కానిస్టేబుల్ బానుప్రసాద్ మహిళా కానిస్టేబుల్ రజిత ల ఆధ్వర్యంలో ఉద్యోగులని ఊదేశించి అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సులో యస్.ఐ. యండి. ఖలీల్అహ్మద్ ఉద్యోగులని ఊదేశించి మాట్లాడుతూ పోష్ ఆక్ట్ 2013 కార్యాలయంలో లెంగిక వేదింపులు అసబ్యా ప్రవర్తనా అశ్లీల్ల కంటెంట్ షేర్ చేయడం లింగ వివక్ష్య గురించి మహిళలను మోసపూరితంగా లేదా బలవంతంగా అపహరించి బలవంతంగ వ్యభిచారం చేయించడం, చిన్నపిల్లల పై ఆగయిత్యలు బాలలను అమ్మడం, అమ్మి వారితో బిక్షాటన చేయించడం, బాలికలను వేధించడం, అవయవాల మార్పిడికి వీళ్ళను ఉపయోగించడం మహిళలకు ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్ ఉపయోగించడం, రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వాడకం, కొత్త చట్టాలు అయిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, భారతీయ సాక్ష్యా అధినియమ్ లపైన అవగాహన కల్పించారు. సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే డయల్-1930, ఉమెన్ హెల్ప్ లైన్-1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100/112 నంబర్లకు డయల్ చేయాలని సూచించారు. ఈ సదస్సులో పోలీసు అధికారులు పాల్గొన్నారు

## శ్రీ రామాయణ మహాయజ్ఞం వైభవంగా నిర్వహణ

హనుమ, గరుడ విగ్రహాలకు క్షీరాభిషేకం చేసిన ముద్దం నరసింహ యాదవ్





**బోయిన్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గరుడ, హనుమద్ మూర్తి స్థాపన ప్రయుక్త పాంచాహ్నిక అష్టకుండాత్మక శ్రీ రామాయణ మహాయజ్ఞం వైభవంగా కొనసాగుతోంది.ఈ సందర్భంగా బుధవారం ఉదయం 7 గంటల నుంచి హనుమ, గరుడ విగ్రహాలకు ప్రత్యేక క్షీరాభిషేకం (పాలతో అభిషేకం) కార్యక్రమం నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్వయంగా పాల్గొని అభిషేకం నిర్వహించారు.పారంపర్య పద్ధతుల్లో, మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ యజ్ఞంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు, మేకల హరినాథ్, బాలరాజ్, చారి, రాజు గౌడ్, చందు యాదవ్, బుర్ర యాదగిరి, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

కొత్తూరు సీఐ నర్సయ్య

ఇముల నర్వ రైతు వేదికలో చైల్డ్ సేఫ్టీ,సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**కొత్తూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని కొత్తూరు సీఐ నర్సయ్య అన్నారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా బుధవారం కొత్తూరు మండలంలోని ఇముల నర్వ రైతు వేదికలోచైల్డ్ సేఫ్టీ,సైబర్ క్రైమ్ నేరాలపై కొత్తూరు సీఐ నర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..యువత మత్తు




పదార్థాలకు బానిస కాకుండా కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. మహిళల పట్ల ఎవరైనా మానసికంగా ఇతర ఇబ్బందులు పెట్టినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ నర్సయ్య సూచించారు. మహిళలను ఎరచూపి వీడియో కాల్స్ ద్వారా బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారని ఇలాంటి వాటిపై వ్యక్తిగతంగా అప్రమత్తంగా ఉండాలని సీఐ నర్సయ్య తెలిపారు.ఈ మధ్యకాలంలో పిల్లలు,యువత ఆన్లైన్ యాప్ ల ద్వారా లోన్లు తీసుకొని ఆ డబ్బులతో రమ్మీ గేమ్,ఇతర ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ మోసపోతూ ప్రాణాలు తీసుకుంటున్నారని మీ పిల్లలు మోసపోకుండా తగిన జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని, వారి ప్రవర్తన మరియు మొబైల్ ఉపయోగం పై పర్యవేక్షణ ఉండాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సీఐ నరసయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముంతాజ్ బేగం,ఎంపీడీవో అరుంధతి,ఎస్సై సత్యశీల రెడ్డి, ఆరోగ్యశాఖ,ప్రజా ప్రతినిధులు,తల్లిదండ్రులు, విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహణ



**ఉప్పల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** :రామంతాపూర్‌లోని శ్రీ శ్రీ శ్రీ మహాంకాళమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు మహోత్సవంలో వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక హోమాలు, పూజలు భక్తులను ఆకట్టుకున్నాయి. భారీ సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రసూల్‌పురలో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

ఎండ తీవ్రతలో ప్రజలకు చల్లని నీరు అందించే సేవా కార్యక్రమం



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం వార్డు 2 రసూల్‌పురలో ప్రారంభించారు.




కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీహరి ఆధ్వర్యంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తీవ్ర ఎండల్లో ప్రజలకు చల్లని మంచినీరు అందించడం ఎంతో అవసరమని, ఈ చలివేంద్రం ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని అన్నారు.సేవా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు ముందుండి పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజా సేవే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమ కళాకారులు సమస్యలు పరిష్కరిస్తాం

– ప్రీతం, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్
– కళాకారుల కోరిక న్యాయబద్ధమైనది : బాషా సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న.



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘము రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నగరి ప్రీతం మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కార మార్గాన్ని చూపే ప్రయత్నం చేస్తానని




అన్నారు. తెలంగాణ ప్రభుత్వ టూరిజం మరియు సాంస్కృతిక శాఖ సలహదారులు దరువు అంజన్న మాట్లాడుతూ ఉద్యమ కళాకారుల ఆవేదన న్యాయబద్ధమైనదని ప్రజా ప్రభుత్వం వారి కోరికను తప్పక తీరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ అనువోజ్ వెంకటేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్, ఉపాధ్యక్షులు జువాజి ప్రవీణ్ మరియు పేరాల యాదగిరి, కోంద్ర కుమార్,సలీం, నర్మదా, పెద్దపల్లి పుష్ప, పరకాల రమ శారద రాజేశ్వరి, పిన్నింటి దాసు

## ఫెయిల్యూర్ అనేది తాత్కాలికమే... భవిష్యత్తులో మరెన్నో అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు

– ఫలితం ఏదైనా బిడ్డలను అక్కున చేర్చుకోండి.. పరీక్ష ఫలితాలు జీవితానికి ముగింపు కాదు..బాలానగర్ సీఐ
–విద్యార్థులకు, తల్లిదండ్రులకు బాలానగర్ పోలీసుల భరోసా..!




**బాలానగర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో పదవ తరగతి పరీక్ష ఫలితాల సందడి.. విద్యార్థుల్లో ఒకవైపు ఉత్కంఠ, మరోవైపు ఆందోళన. ఈ క్రమంలో బాలానగర్ పోలీసులు రంగంలోకి దిగారు. “మార్కుల కంటే ప్రాణం ముఖ్యం” అంటూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు కీలక సూచనలు చేశారు. పదో తరగతి ఫలితాల నేపథ్యంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. పరీక్షల్లో వచ్చే మార్కులు కేవలం ఒక అంకె మాత్రమేనని, అవి జీవితాన్ని శాసించలేవని ఆయన స్పష్టం చేశారు. ఫలితాలు ఎలా ఉన్నా ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు.

ఫలితం ఏదైనా అది జీవితానికి ముగింపు కాదు.. తదుపరి విజయానికి మొదటి మెట్టు మాత్రమే” అని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. ఫలితాల తర్వాత పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురావద్దని, వారిని ఇతరులతో పోల్చి చిన్నబుచ్చవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. పిల్లలు మౌనంగా ఉన్నా లేదా ఒంటరిగా ఉండటానికి ప్రయత్నిస్తున్నా.. వెంటనే వారితో ప్రేమగా మాట్లాడి ధైర్యం కల్పించాలన్నారు.

తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్న విద్యార్థులు లేదా ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు వెంటనే ‘100’ కు కాల్ చేయాలని లేదా మానసిక నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఓటమిని చూసి కుంగిపోవద్దు.. గెలుపును చూసి పొంగిపోవద్దు. రేపటి బంగారు భవిష్యత్తుకు మీ ప్రాణమే పునాది. సైబరాబాద్ పోలీసులు ఎల్లవేళలా మీకు అండగా ఉంటారని సీఐ నర్సింహా రాజు అన్నారు.

# వికసిత్ భారత్ కోసం ఎయిర్‌టెల్ వారి నెక్స్‌ట్రా అదానీకనెక్స్

# - సహకారంతో గూగుల్ ఇండియా ఏఐ హబ్‌కు శంకుస్థాపన

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** వ్యూహాత్మక భాగస్వామ్యంలో, ఎయిర్‌టెల్ వారి నెక్స్‌ట్రా గిగావాట్-స్థాయి డేటా సెంటర్ నిర్మాణానికి నాయకత్వం వహిస్తూ, జాతీయ డిజిటల్ మౌలిక సదుపాయాల మైలురాయిని నడిపిస్తోంది.విశాఖపట్నం, భారతదేశం- గూగుల్ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో తన ప్రతిష్టాత్మకమైన ఏఐ హబ్‌కు శంకుస్థాపన చేసింది. భారతదేశంలో ఇప్పటివరకు కంపెనీ చేసిన అతిపెద్ద పెట్టుబడి ఇదే. భారతదేశ ఆర్థిక మరియు పర్యావరణ స్థితిస్థాపకత పట్ల గూగుల్ యొక్క నిబద్ధతను బలోపేతం చేయడానికి, నెక్స్ట్రా యొక్క అత్యుత్తమ డేటా సెంటర్లు, పాన్-ఇండియా అల్ట్రా-లో-లేటెన్సీ ఫైబర్, గ్రీన్ పవర్ మరియు నెక్స్ట్-జెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌ను వినియోగించుకుంటూ, అదానీకనెక్స్‌తో కలిసి ఎయిర్‌టెల్ యొక్క నెక్స్ట్రా ఈ గిగావాట్-స్థాయి ఎకోసిస్టమ్ నిర్మాణానికి నాయకత్వం వహిస్తుంది.తార్లువడ వేడుకలో ప్రముఖులు పాల్గొన్నారు.అశ్విని వైష్ణవ్ (కేంద్ర రైల్వే, సమాచార ప్రసార, ఎలక్ట్రానిక్స్ ఒ ఐటీ శాఖల మంత్రి),నారా చంద్రబాబు నాయుడు (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి) నారా లోకేష్ (ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి) బికాష్ కోలే (గూగుల్ క్లౌడ్ ఉపాధ్యక్షులు) కరణ్ జీత్ అదాని (అదానీ గ్రూప్ డైరెక్టర్లు) రాకేష్ మిట్టల్ (భారతి ఎంటర్‌ప్రైజెస్ ఉపాధ్యక్షులు).ఈ కార్యక్రమం గురించి భారతీ ఎయిర్‌టెల్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ గోపాల్ విట్టల్,గూగుల్,అదానీలతో మా వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఈ చారిత్రాత్మక ఏఐ హబ్‌ను నిర్మించడం




ద్వారా, భారతదేశ డిజిటల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో మేము సహాయపడతాము. ప్రపంచ ఏఐ పటంలో విశాఖపట్నం ఒక కొత్త కేంద్రంగా ఆవిర్భవిస్తున్నందున, కేవలం మన ప్రజలకే కాకుండా యావత్ ప్రపంచానికి ఆవిష్కరణలు మరియు సుస్థిర వృద్ధిలో భారతదేశం ముందంజలో ఉండేలా మేము చూస్తాము. మా పూర్తి స్థాయి అత్యుత్తమ డేటా సెంటర్లు, గ్రీన్ పవర్ వినియోగం, పాన్-ఇండియా అల్ట్రా-లో-లేటెన్సీ ఫైబర్ మరియు నెక్స్ట్-జెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ వంటివి వైజాగ్‌లో భారీ స్థాయిలో, ప్రపంచ స్థాయి ఏఐ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి వీలు కల్పిస్తాయి అని అన్నారు.భారత ప్రభుత్వ ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విశాఖపట్నంలో ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపన కార్యక్రమం, భారతదేశాన్ని సాంకేతిక రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలపాలన్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతను ప్రతిబింబిస్తుంది. ఈ దార్శనికతను,సాకారం చేయడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు మద్దతు, నిబద్ధతకు ధన్యవాదాలు. ఇండియా ఏఐ హబ్,విశాఖపట్నంలో తీరానికి చేరే మూడు సముద్రగర్భ కేబుళ్లు దేశ భవిష్యత్ ప్రయాణానికి అత్యంత ముఖ్యమైన మౌలిక సదుపాయాలుగా మారతాయి.భారతదేశంపై మీరు నిరంతరం ఉంచుతున్న నమ్మకానికి గూగుల్‌కు ధన్యవాదాలు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు వేగం, విశ్వాసం,వ్యాపార సౌలభ్యంతో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే ఒక ప్రధాన పెట్టుబడి గమ్యస్థానంగా ఆవిర్భవిస్తోంది. విశాఖపట్నంలోని గూగుల్ ఏఐ హబ్,మన అభివృద్ధి చెందుతున్న టెక్ కారిడార్‌కు ఒక మూలస్తంభంగా నిలుస్తుంది. ఇది ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ,మన యువతకు విలువైన అవకాశాలను కల్పిస్తూ,ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. మా దృష్టి కేవలం పెట్టుబడులను ఆకర్షించడం వరకే పరిమితం కాదు ఈ సాంకేతికత ఆధారిత వృద్ధి ప్రస్థానంలో స్థానిక ప్రతిభ, స్టార్టప్‌లు,సంస్థలు చురుకైన భాగస్వాములు కావాలని మేము కోరుకుంటున్నాము.కేంద్ర ప్రభుత్వ బలమైన మద్దతుతో, అభివృద్ధి చెందిన భారతదేశమనే దార్శనికతకు అనుగుణంగా, గూగుల్‌తో కుదిరిన ఈ భాగస్వామ్యం, అత్యాధునిక ఆవిష్కరణలను సమ్మిళిత వృద్ధితో మేళవించి,ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి వర్గానికి అవకాశాలు అందేలా చూడాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

# ఎస్ఎస్సీ ఫలితాలలో రెసోనెన్స్ అద్భుత ప్రతిభ







**- ప్రతి నలుగురిలో ముగ్గురికి 500 పైగా మార్కులు**

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఎస్ఎస్సీ 2026 ఫలితాలలో రెసోనెన్స్ స్కూల్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ప్రతి నలుగురిలో ముగ్గురు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా మాదాపూర్ లో ఉన్న ఆశ్రయ కన్వెన్షన్ లో పదో తరగతి ఫలితాల విజయోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ తెలంగాణ ఒ ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణ చంద్రరావు నర్రా మాట్లాడుతూ... తెలంగాణ ఎస్ఎస్సీ ఫలితాలు 2026లో మా విద్యార్థులు సాధించిన విజయంపై మాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ముఖ్యంగా ప్రతి నలుగురిలో ముగ్గురు 500 పైగా మార్కులు సాధించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇది విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనమన్నారు. తల్లిదండ్రుల విశ్వాసం, సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మాధాపూర్, పటాన్‌చెరువులోని క్యాంపస్‌లు గత కొన్ని సంవత్సరాల మాదిరిగానే ఈసారి కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. నగరవ్యాప్తంగా మరింత మందికి అందుబాటులో ఉండేలా మా స్కూల్ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎస్ఎస్సీ 2026లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రతి నలుగురిలో ముగ్గురు రెసోనెన్స్ స్కూల్ విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. తొమ్మిది మంది విద్యార్థులు 580 మార్కులు, అంతకంటే ఎక్కువ సాధించారు.47 మంది విద్యార్థులు 550 నుంచి 579 మార్కుల మధ్య సాధించారు. 60 మంది విద్యార్థులు 500 నుంచి 549 మార్కుల మధ్య సాధించారు. మొత్తం విద్యార్థుల్లో 71 శాతం మంది 500కు పైగా మార్కులు సాధించారు. మొత్తం విద్యార్థుల్లో 93 శాతం మంది 450కు పైగా మార్కులు సాధించారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాల నేపథ్యంలో

# విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు విన్నపం

**- ఫలితం ఏదైనా బిడ్డలను అక్కున చేర్చుకోండి.. మార్కులు జీవితాన్ని శాసించలేవు!!**

**- ఈ ఫలితాలు మీ జీవిత గమనాన్ని శాసించేవి కావు, మీ ప్రయాణంలో ఇదొక చిన్న మలుపు మాత్రమే**

**- ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** ఇటీవలి ఇంటర్మీడియట్ ఫలితాల తర్వాత కొన్ని నిండు ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోవడం నన్ను తీవ్రంగా కలిచివేసిందని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. బుధవారం పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదలైన నేపథ్యంలో గొల్ల జాన్ మాట్లాడుతూ మార్కులు తక్కువ వచ్చాయని లేదా విఫలమయ్యామని ప్రాణాలు తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు, అది మీ కుటుంబాలకు తీరని శోకాన్ని మాత్రమే మిగులుస్తుందని అన్నారు. ఓటమి అనేది గెలుపుకు తొలిమెట్టు కావాలే తప్ప, జీవితానికి ముగింపు కాకూడదని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు ఒక మనవి... మీ ఆశలను, అంచనాలను పిల్లలపై భారంగా మోపి వారిని ఒత్తిడికి గురిచేయకండి. ఫలితం ఏదైనా సరే, మీ పిల్లలను ప్రేమగా అక్కున చేర్చుకోండి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని అన్నారు. మార్కుల కంటే మీ



పిల్లల ప్రాణం, వారి చిరునవ్వు మీకు అత్యంత ముఖ్యం. ఫలితాల తర్వాత పిల్లల ప్రవర్తనను నిశితంగా గమనించండి, వారు ఒంటరిగా ఉన్నా, మౌనంగా ఉన్నా వారి వెన్నంటి ఉండి ధైర్యం చెప్పండి. అవసరమైతే మీ పనులన్నీ పక్కన పెట్టి, ఒక రోజంతా వారితో గడిపి, వారి మనసులోని భయాన్ని పోగొట్టాలని తల్లిదండ్రులకు మనవి చేశారు. ఉపాధ్యాయులు కూడా ఈ సమయంలో విద్యార్థులతో సంభాషించి, ఫెయిల్యూర్ అనేది తాత్కాలికమేనని, భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు ఉంటాయని భరోసా కల్పించాలి.

చదువులో వెనుకబడిన ఎందరో వ్యక్తులు పట్టుదలతో శ్రమించి నేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్థాయికి చేరుకున్నారన్న నిజాన్ని ఎవరూ మరువవద్దని తెలిపారు. పరీక్షల కంటే ప్రాణం గొప్పది, మీ వెనుక ఒక కుటుంబం ఉందని, మీ కోసం వారు తపిస్తున్నారని ఆలోచించండి. ఏ చిన్న ఆందోళన కలిగినా మీ తల్లిదండ్రులతో లేదా ఆత్మీయులతో పంచుకోండి. ప్రతికూల ఫలితాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొని ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని మనస్ఫూర్తిగా గొల్ల జాన్ కోరుకున్నారు.

# ఇంధన కొరతపై బోయిన్‌పల్లిలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు... యాజమాన్యాలకు హెచ్చరిక**

**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కృత్రిమంగా ఇంధన కొరత సృష్టిస్తున్నారనే సమాచారం నేపథ్యంలో, ప్రజలకు సమానంగా ఇంధన సరఫరా జరుగుతుందో లేదో నిర్ధారించేందుకు బోయిన్‌పల్లి ప్రాంతంలోని పెట్రోల్ బంకుల వద్ద పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఏసీపీ బేగంపేట్ పి. గోపాల కృష్ణ మూర్తి, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజుతో కలిసి పలు ఇంధన నింపే కేంద్రాలను సందర్శించారు. అధికారులు స్టాక్ లభ్యతను పరిశీలించడంతో పాటు సరఫరా విధానంపై యాజమాన్యాలతో చర్చించారు.తనిఖీల సందర్భంగా, ఇంధన నిల్వలు వచ్చిన కొన్ని గంటల్లోనే పూర్తవుతున్నాయని, గతంలో రెండు రోజుల వరకు నిల్వ ఉండేదని పెట్రోల్ బంక్ ప్రతినిధులు తెలిపారు.కొంతమంది



వినియోగదారులు అధిక పరిమాణంలో ఇంధనం కొనుగోలు చేయడం వల్ల కూడా నిల్వలు త్వరగా ఖాళీ అవుతున్నాయని అధికారులు గుర్తించారు.

అయితే, కృత్రిమ కొరత సృష్టించడం లేదా స్టాక్ ఉన్నప్పటికీ సరఫరాను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు యాజమాన్యాలను హెచ్చరించారు.ఇకపై సివిల్ సప్లైస్, రెవెన్యూ శాఖలతో




సమన్వయం చేసుకుని ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. "నో స్టాక్" బోర్డులు ప్రదర్శిస్తున్న పెట్రోల్ బంకులను కూడా పూర్తిగా తనిఖీ చేసి, స్టాక్ వివరాలను పరిశీలిస్తామని అధికారులు వెల్లడించారు.తనిఖీల్లో ఎలాంటి అవకతవకలు బయటపడినా సంబంధిత వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఉచిత మజ్జిగ పంపిణి :గద్దె విజయ్ నేత

**ఎల్బీనగర్( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బుధవారం సచివాలయం నగర్ రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద ఉదయం 10 గంటలకు వైశాఖ మాసంలో మండే ఎండల్లో దాహార్తిలకు పాదచారులకు ప్రయాణికులకు మజ్జిగ ఉచితంగా పంచే కార్యక్రమం ఏ పి ఆర్ విట్టల్



ఆర్థిక సహాయంతో వనస్థలిపురం భక్త సమాజం తరఫున ఈ వైశాఖమాసంలో ఐదవ క్యాంపు ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి తెలుగుదేశం ఆడ్ హాక్ కమిటీ సభ్యుడు మరియు బి.యన్.రెడ్డి డివిజన్ తెలుగుదేశం కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి అయిన గద్దె విజయ్ నేత చేతుల మీదగా ఉచిత మజ్జిగ పంపిణీ క్యాంపు ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయ నేత మాట్లాడుతూ ఈ వైశాఖ మాసంలో ఈ మజ్జిగ క్యాంపు నిర్వహించడం అన్నది ఒక వరము దాహార్తిలకు ఇది అందించడము ఒక పుణ్య కార్యక్రమము మరియు సమాజ సేవ అనే దానికి ఇది ఒక ప్రత్యేక నిదర్శనము అని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజాన్ని కార్యవర్గ సభ్యులను వారు అభినందించి ఇటువంటి సేవా కార్యక్రమాల్లో తమకు పిలిచినందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన

ఎటువంటి సందర్భమైన తను కూడా వచ్చి పాల్గొంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం సభ్యులు గద్దె విజయ్ నేతను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఔషధ మూలికలతో తయారైనటువంటి మెడికేటెడ్ మజ్జిగ తయారు చేసినటువంటిశ్రీ రవి శర్మ గారిని శ్రీ లిగద్దె విజయ్ నేత గారు ప్రత్యేకంగా కొన్ని ఆడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు అశోక్ మరియు శ్రీ సీతారామ శర్మ ఉమా శంకర్ కె ఎస్ ఆర్ ఆంజనేయులు పీసపాటి రవి కె.వి రత్నం ఆర్ వెంకటేశ్వరరావు హర్ష గ్రాఫిక్స్ శ్రీ సాయి కృష్ణ కావ్య ఎం సాంబశివరావు తదితర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఈరోజు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని సిహెచ్వీఆర్కె మూర్తి వనస్థలిపురం భక్త సమాజం తరఫున తెలియజేయడం జరిగింది

## కుమారి అరుణ -- సాయి తేజ వివాహ వేడుక ఘనంగా ఇరు కుటుంబాల ఆనందోత్సాహాల మధ్య శుభముహూర్తంలో పెళ్లి కార్యక్రమం

**అల్వాల్ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):** సాంప్రదాయ వైభవం, కుటుంబ బంధాల ఆనందంతో నిండిన శుభసందర్భంగా చి. సాయి తేజ మరియు చి. అరుణ కుమారిల వివాహం ఘనంగా జరగనుంది. ఈ శుభకార్యానికి ఇరు కుటుంబాలు సన్నాహాలు పూర్తి చేసి, బంధుమిత్రులను ఆహ్వానిస్తున్నాయి. వరుడు చి.



సాయి తేజ, స్వర్గీయ శ్రీ కృష్ణారావు గారు మరియు శ్రీమతి సాయి కుమారి గారి ఆప్యాయ సంతానం. మంచి సంస్కారం, వినయం, విద్యతో ఎదిగిన సాయి తేజ తన కుటుంబానికి గర్వకారణంగా నిలుస్తున్నారు.

వధువు చి. అరుణ కుమారి, శ్రీ కన్నం నాయుడు గారు మరియు శ్రీమతి పట్టణ రమాలక్ష్మి గారి స్నేహపూర్వక సంతానం. సాంప్రదాయ విలువలు, మానవీయత కలగలిపిన ఆమె వ్యక్తిత్వం కుటుంబ సభ్యుల అభిమానం పొందింది. ఈ వివాహ మహోత్సవానికి శ్రీమతి సోలేటి భానుమతి గారు (స్వర్గీయ శ్రీ కృష్ణ కుమార్ గారి సతీమణి) కుటుంబ సమేతంగా సాదరంగా ఆహ్వానిస్తున్నారు. అలాగే కోనేరు అభిమన్యు, కోనేరు సాయి ప్రసాద్ మరియు ఇతర కుటుంబ సభ్యులు, స్నేహితులు అందరూ పాల్గొని ఈ శుభసందర్భాన్ని మరింత ఆనందదాయకంగా మార్చాలని కోరుతున్నారు. ఇరు కుటుంబాలు సంప్రదాయ పద్ధతుల్లో, ఆచార వ్యవహారాలతో ఈ వివాహాన్ని నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి. నవదంపతులు సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవితాన్ని ప్రారంభించాలని అందరూ ఆశీర్వదిస్తున్నారు.

## సంగాయిపల్లి గ్రామ సమస్యలపై తలకొండపల్లి తహసీల్దారుకు వినతి

**- గ్రామ కంఠం భూములు వెలితీయాలి,గ్రామంలో ఉన్న కోల్టీఫామ్ ను నిషేధించాలని తహసీల్దారుకు గ్రామస్థులు వినతి**

**తలకొండపల్లి,ఏప్రిల్29 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన సంగాయిపల్లిలో గ్రామ కంఠం భూములను వెలికితీసి,గ్రామంలో ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా కోల్టీఫామ్ ఏర్పాటుపై బుధవారం సంగాయిపల్లి గ్రామ ప్రజలు బుధవారం తలకొండపల్లి



తహసీల్దారుకు వినతిపత్రం అందజేసినారు.గ్రామానికి చెందిన యువకులు తమ గ్రామంలోని వివిధ సమస్యలపై తలకొండపల్లి తహసీల్దారు గారిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు.గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణ,రహదారి సమస్యలు,మరియు పౌల్ట్రీ ఫారం నుంచి కలిగే నష్టాలు,గ్రామ కంఠం గురించి ఇతర స్థానిక సమస్యలను ఇటీవల కలెక్టర్‌కు వివరించామని తెలిపారు.ఈ విషయాలపై తలకొండపల్లి తహసీల్దారు స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి త్వరలోనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సంగాయపల్లి గ్రామ యువకులు సమస్యల పరిష్కారం త్వరగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగాయిపల్లి గ్రామ పెద్దలు,యువకులు,నాయకులు తదితరులు ఉన్నారు.

## పల్లె పల్లెకు బీసీ వాదం బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం

**- బేరి రామచంద్ర యాదవ్**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** పల్లె పల్లెకు బీసీ వాదం.బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం అనే నినాదంతో పోరాటం చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు.పార్లమెంట్లో ఓబీసీ బిల్లు ప్రవేశపెట్టాలి రెండు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో రాబోయే ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల



కల్పనకు రాజ్యాంగ సవరణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. బీసీ సామాజిక చట్టం ను వెంటనే అమలు చేయాలి కేంద్రంలో ఓబీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి బీసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకునేందుకు ప్రతి గ్రామంలో బీసీలు సంఘటితం అవ్వాలని బీసీ కులాల ఐక్యవేదిక సంఘాల అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.

## ప్రజా జ్యోతి వార్తకు స్పందించిన అధికారులు -- వెలుగులు నింపిన ఫ్లడ్‌లైట్లు

అల్వాల్ అస్మత్‌పేట్ రహదారిలో సమస్య పరిష్కారం... ప్రజల్లో హర్షం






**జోయిన్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** అల్వాల్ పరిధిలోని అస్మత్‌పేట్ ప్రధాన రహదారిలో గత కొన్ని నెలలుగా పనిచేయని ఫ్లడ్‌లైట్ల సమస్యపై ప్రజా జ్యోతి పత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టారు. దీంతో రాత్రివేళల్లో చీకటితో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు పెద్ద ఉపశమనం లభించింది. ఈ సమస్యను వెలుగులోనిఅ తీసుకువచ్చిన ప్రజా జ్యోతి ప్రతినిధికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో అధికారులు స్పందించి ఫ్లడ్‌లైట్లు పునరుద్ధరించడంతో కాలనీలో మళ్లీ వెలుగులు నిండాయి. ప్రాంతంలో రాత్రివేళల్లో భద్రత సమస్యలు తలెత్తుతున్నాయని, ఫ్లడ్‌లైట్లు పనిచేయకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వచ్చిన వార్తకు స్పందించిన అధికారుల చర్యలను ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కారం దిశగా తీసుకెళ్తున్న ప్రజా జ్యోతి పత్రికకు కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలపై వార్తలు రాయాలని కోరారు.

## నారాయణ లో ప్రతిభ చాటిన సిడి తండా విద్యార్థి సబిత



**కొత్తూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ లోని నారాయణ స్కూల్ విద్యార్థి పది ఫలితాల్లో మంచి మార్కులు సాధించింది. నందిగామ మండలంలోని సిడి తాండకు చెందిన పాత్లావత్ శ్రీను నాయక్ బుజ్జిల కుమారి పాత్లావత్ సబిత 536/600 మార్కులు సాధించి తండాకు మంచి పేరు తెచ్చింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆమెను ఘనంగా అభినందించారు.

## రామంతాపూర్ లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :**రామంతాపూర్ లో శ్రీ శ్రీ శ్రీ మహంకాళమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు భీష్మ గౌడ్ సంజీవ్ రెడ్డి నాగేందర్ తాఫిక్,రఫీక్,వళ్ళపు శ్రీకాంత్ యాదవ్,,గణేష్ నాయక్,అరుణ్ పటేల్,సందీప్,భాస్కర్ షాగా శ్రీధర్,ముత్యాల బాబు,ఎస్ జంగయ్య,కృష్ణ,ఎం జంగయ్య ముత్యాల బాబు,సత్తి అన్న సచిన్,నయీం,యోగి విశాల్ పాల్గొన్నారు

## కెసిఆర్ మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలి ...

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కోరిన మాజీ కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** :చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బుధవారం కుటుంబ సభ్యుల సమేతంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే మహాభాగ్యం లభించిందని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే మళ్లీ కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని తిరుమల వెంకటేశ్వర స్వామిని కోరినట్టు తెలిపారు

## పదో ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల విజయభేరి

- 550 పైగా మార్కులు 6 మందికి.. 500 పైగా మార్కులు 22 మందికి.. మొత్తం 97 శాతం ఉత్తీర్ణత



**చేవెళ్ల, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. బుధవారం విడుదలైన ఎస్ఎస్‌సీ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 99 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 97 మంది ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. అందులో 6 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించి ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. అలాగే 22 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. మొత్తం 97 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఉపాధ్యాయుల శ్రమ, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు.

# చేగూరులో అభివృద్ధి పనుల జోరు



- నూతన పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**కొత్తూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** చేగూరు గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని చేగూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి షాద్‌నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అత్యాధునిక వసతులతో నిర్మించనున్న ఈ నూతన కార్యాలయం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభంగా అందుతాయని, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు.

**వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం:**

పంచాయతీ కార్యాలయ శంకుస్థాపనతో పాటు,పీఏసీఎస్ బ్యాంకు చేగూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,బ్యాంకు సీఈఓ వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని,రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

**సైబర్ నేరాలపై ప్రజలకు అప్రమత్తత అవసరం- నందిగామ సిఐ ప్రసాద్**

చేగుర్ లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు చేశారు. ఈ సందర్భంగా నందిగామ సీఐ ప్రసాద్ గ్రామస్తులకు సైబర్ నేరాల పట్ల ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మీ ఓటీపీ (ఓ్టా) లేదా బ్యాంకు వివరాలను ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా నందిగామ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేపల్లి కుమార్ గౌడ్,జంగ నరసింహ,సర్పంచులు గొర్లపల్లి అశోక్,బుగ్గ సాలయ్య,మల్లేష్, ఉప సర్పంచ్ ఆవుల శివ శంకర్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు గురురాజ రావు, బలిజ సతీష్ పటేల్, సియెట్ మల్రెడ్డి, మంచనపల్లి అంజం గౌడ్, పబ్బె నరేందర్,అడ్వకేట్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డు జారీ.!

- రంగారెడ్డిజిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం
- 252 జీఓకు అనుగుణంగా నియమ నిబంధనలు పాటించాలి





**ఇబ్రహీంపట్నం 29 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి. నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జీఓకు అనుగుణంగా నియమ, నిబంధనలు పాటించాలని సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో డీపీఆర్ఓ బాలేశ్వరి, డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె.శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ ఉప్పరి, సయ్యద్ ఇక్రముల్లా హుస్సైని, అన్నవరపు శేఖర్ బాబు, మహ్మద్ సిరాజ్, గంజి ప్రదీప్ కుమార్, సిహెచ్.రాంరెడ్డి, ఎం.శ్రీనివాస్, యు.శివ కుమార్, రొయ్యల రాజు, ఏఈఐఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో చలి వేంద్రం ప్రారంభం - ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందుబాటులోకి

- మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ సేవలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రశంసలు



**అల్వాల్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంటకపట్టురం డివిజన్‌లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ చలి వేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఏర్పాటు చేయడం విశేషం.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలో చలి వేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రోజువారీగా ప్రయాణించే కార్మికులు, పాదచారులు మరియు స్థానిక ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.

ఈ చలి వేంద్రం ద్వారా ప్రతి రోజూ వందలాది మంది ప్రయోజనం పొందుతారని, వేసవి కాలంలో ఇది ఒక గొప్ప సేవగా నిలుస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ప్రజా సేవ పట్ల అంకితభావంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు అనిల్ కిషోర్ గౌడ్, సయ్యద్ మోసిన్, విజయ్ శేఖర్, ముత్యాల జనార్ధన్, చెన్న యాదవ్, సాధనానందన్, నార్సింగ్ రావు, యాదగిరి గౌడ్, తాజ్ యుద్దీన్, రాజేందర్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## మహనీయుల జాతరను విజయవంతం చేయాలి

- చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**చేవెళ్ల, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** మహనీయుల జాతరను విజయవంతం చేయాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం పిలుపునిచ్చింది. ఈనెల 30 న నిర్వహించనున్న మహనీయుల జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహనీయుల కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ.. మహనీయులు సామాజిక న్యాయం, సమానత్వం, అంటరానితనం నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని తెలిపారు. వారి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బసవేశ్వర మహరాజ్, బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల త్యాగాల బాటలో నడుస్తూ, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, సమ్మిళిత సమాజాన్ని నిర్మించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహనీయుల కమిటీ వైస్ చైర్మన్ మాచన్‌పల్లి రామస్వామి, కోశాధికారి ఏర్పుల మల్లేష్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, కమిటీ సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్, సంఘం సభ్యులు సున్నపు మాణిక్యం, మద్దెల జంగయ్య, బ్యాగరి సత్తయ్య, బ్యాగరి రామకృష్ణ, గజ్జెల యాదయ్య, బ్యాగరి అశోక్, బ్యాగరి అజయ్, సున్నపు నర్సింలు, బురాన్ నరేష్, బురాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో పుడమి హై స్కూల్ ప్రభంజనం

- మండలంలో అత్యధిక మార్కులు సాధించిన ఐ కీర్తన
- 575 మార్కులతో మండలంలో మొదటి స్థానం
- యాజమాన్యం, తల్లిదండ్రుల సహకారమే ఈ విజయం
- నిజమైన విద్యకు నిలువెత్తు నిదర్శనం పుడమి స్కూల్
- ప్రిన్సిపల్ ఉస్మాన్, వైస్ ప్రిన్సిపల్ శోభారాణి



**యాచారం, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** యాచారం పుడమి హై స్కూల్ 10వ తరగతి విద్యార్థులు ఈ ఏడాది ఎస్ఎస్సి ఫలితాల్లో విద్యార్థులు తమ సత్తాను చాటి ప్రభంజనం సృష్టించారు. ఎప్పుడెప్పుడా అని ఆసక్తితో ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఈ ఫలితాలు మెరుగైన ఊరటనిచ్చాయని తల్లిదండ్రులు, టీచర్లు భావించారు. అయితే బుధవారం వెలువడిన ఫలితాల్లో పుడమి హై స్కూల్ కు చెందిన ఐ కీర్తన 575 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా సాయి విగ్నేష్ 567 మార్కుల సాధించి రెండవ స్థానంలో నిలిచారు. సెయింట్ స్టీఫెన్ హై స్కూల్ మొదటి స్థానంలో లోహిత 575, స్నేహిత 565 రెండవ స్థానంలో నిలిచారు. కృష్ణవేణి హై స్కూల్ లో 573 జోవియల్ హైస్కూల్ లో 529 అత్యధిక మార్కులను సాధించారు. పుడమి పాఠశాల ప్రిన్సిపల్ ఉస్మాన్, వైస్ ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ.. ప్రణాళిక బద్ధంగా చదివేలా యాజమాన్యం సూచించిన సలహాలను స్వీకరిస్తూ టీచర్లు అంకితభావంతో పనిచేయడం వల్లే తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు గర్వపడేలా అత్యధిక మార్కులు సాధించడం, వంద శాతం ఉత్తీర్ణత సాధించడం సులభమైందన్నారు. నిజమైన విద్యకు నిలువెత్తు నిదర్శనం పుడమి పాఠశాల అని విద్యార్థులు నిరూపించారని విద్యార్థులను, టీచర్లను ప్రశంసించి అభినందించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# మహిళలు--చిన్నారుల రక్షణ మనందరి బాధ్యత









- షీ టీం ఎస్సై శ్యాంసుందర్
- మహిళలు, బాలల భద్రతపై షీ టీమ్స్ అవగాహన సదస్సు

**చేవెళ్ల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, చిన్నారుల రక్షణ కేవలం కుటుంబానిదే కాదు సమాజం మొత్తానికి బాధ్యత అని చేవెళ్ల షీ టీం ఎస్సై బి. శ్యాంసుందర్ అన్నారు. ప్రజా పాలన--ప్రగతీ ప్రణాళికలో భాగంగా తెలంగాణ పోలీస్ స్త్రీ సంరక్షణ విభాగం తరపున బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందికి నిర్వహించారు. అవగాహన సదస్సులో షీ టీమ్ ఎస్సై శ్యాంసుందర్ పాల్గొని మాట్లాడుతూ.. సామాజిక సంక్షేమం, బాలల హక్కులు, బాలల రక్షణ, "రక్షణ ప్రతి చిన్నారికి.. బాధ్యత మనందరికీ", లింగ వివక్షత, స్త్రీ ద్వేషం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే షీ టీమ్స్ సేవలు, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, మహిళలు--చిన్నారుల భద్రతపై ప్రత్యేకంగా వివరించారు. మహిళలు, చిన్నారుల పట్ల ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112కు, సైబర్ నేరాలపై 1930కు, బాల్యవివాహాలు లేదా చిన్నారుల సమస్యలపై చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు, ఈవ్‌టీజింగ్ ఘటనలపై చేవెళ్ల షీ టీం నంబర్ 8712663673కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎల్‌పీజీ గ్యాస్ బుకింగ్, కేవైసీ అప్‌డేట్, ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్ల పేరుతో మోసాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఫేక్ వెబ్‌సైట్లు, ఓటీపీ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ గేమ్స్, సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి వేదికల్లో అపరిచితుల సందేశాలకు స్పందించవద్దని, ఒంటరి ఫోటోలు అప్‌లోడ్ చేయడంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, ఎంపీడీవో హిమబిందు, ఎంపీ ఓ విఠలేశ్వర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంటెడ్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సిబ్బంది, చేవెళ్ల షీ టీం సభ్యులు మల్లేష్, జ్యోతి, వైద్యనాథం పాల్గొన్నారు.ఖ

# "హైదరాబాద్ లో ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు

- ఘనంగా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ శాఖ ఆత్మీయ సమావేశం

**ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు ఈ ఏడాది హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తెలిపారు. బుధవారం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ శాఖ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మే నెలలో హైదరాబాద్ లో అత్యంత వైభవంగా జరగనున్న పురస్కారాల ప్రదానోత్సవము నేపథ్యంలో ఈ ఆత్మీయ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు సంక్షేమంతో పాటు వృత్తిపరమైన గౌరవం అందించాలనే సదుద్దేశంతో గత మూడేళ్లుగా ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు అందిస్తున్నామన్నారు. గతంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతుల మీదుగా పురస్కారాలు అందించామన్నారు. అలాగే ఈ ఏడాది కూడా రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ఉత్తమ జర్నలిస్టులకు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా పురస్కారాలు అందించాలని ఆశపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం జర్నలిస్టు చరిత్రలో మరో మైలురాయి గా నిలిచిపోయేలా నిర్వహించాలని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. మేనం శ్యామ్, గడ్డం సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తొలిసారి హైదరాబాద్ లో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఖచ్చితంగా విజయవంతం అవుతుందనే ధీమా వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల నుండి జర్నలిస్టులను వేలాదిగా తరలివచ్చేలా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆహ్వానిస్తామన్నారు. అలాగే అద్భుతమైన ఏర్పాట్లు చేసి జర్నలిస్టులకు పండగ వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



రాష్ట్ర నాయకులు మేనం శ్యామ్, నిర్మల, గడ్డం సత్యనారాయణ, గిలగత్తుల శ్రీనివాస్, వేముల రమేష్, కోల ప్రవీణ్, మల్లేష్, మహేష్ గాడ్సే, శ్రీకాంత్, పవన్, భాస్కర్ యాదవ్ తదితరులు హాజరైయ్యారు.

## రవిచందర్ ను ఆశీర్వదించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్



**ఉప్పల్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ వ్యక్తిగత సహాయ కార్యదర్శి వక్కల రవిచందర్ ను జన్మదినం సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు రవిచంద్ర జన్మదిన సందర్భంగా రవిచందర్ ను ఆశీర్వదించి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పేదింటి నిర్మాణానికి లింగారావుపల్లి సర్పంచ్ చేయూత



**తలకొండపల్లి ఏప్రిల్29 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన బొచ్చుపల్లి యాదయ్య ఇంటి నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కొరకు ఆర్థిక స్థోమతతో బాధపడుతున్న విషయం పట్ల స్థానిక నాయకుల ద్వారా లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి విషయం తెలుసుకొని వెంటనే పేదింటి నిర్మాణంలో భాగంగా ఫినిషింగ కోసం బుధవారం సిమెంట్ అందజేసిన లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబానికి చెందిన సభ్యులు కాసు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ గ్రామ నాయకులు,యువకులు తదితరులున్నారు.

## విధాని కాలనీలో కుక్కల బెడద



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని ఇంజాపూర్ గ్రామం మిధాని కాలనీలో కుక్కల బెడదతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా కుక్కలు దర్శనమిస్తుండడంతో కాలనీవాసులు ఇళ్ల నుండి బయటకు వెళ్లడానికి జంకుతున్నారు. అత్యవసరంగా బయటకి వెళ్లే పరిస్థితుల్లో ఏ వైపు నుండి ఏ కుక్క వచ్చి దాడి చేస్తుందోనని మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై జిహెచ్ఎంసి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు. ఇక రాత్రి వేళల్లో కుక్కలు గుంపులుగా చేరి పెద్దపెట్టున అరుస్తుండడంతో ఆ అరుపులకు నిద్ర భంగం అవుతుందని వారు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిదాని కాలనీ వాసులకు కుక్కల బెడద నుండి విముక్తి కలిగించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కలెక్టరేట్ ముందు నూతన జిల్లా ప్రెస్ క్లబ్ ప్రారంభం





**బోయిన్ పల్లి, ఏప్రిల్ 29.(ప్రజా జ్యోతి):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ముందర నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా ప్రెస్ క్లబ్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీని ఎంపీ అభినందించారు. కమిటీ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని, సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు ముందుండాలని తెలిపారు. అలాగే జిల్లాలో జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే దిశగా ఈ ప్రెస్ క్లబ్ కార్యాలయం ఉపయోగకరంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కళ్లేపల్లి రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి పాక రవీందర్, కమిటీ సభ్యులు పన్నాల బాల్ రెడ్డి, పండుగ రామకృష్ణ, రవికిరణ్ రెడ్డి, రామారావు, దేశం కృష్ణా గౌడ్, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, మల్కయ్య, రచ్చ శ్రీనివాస్, క్యాతం రవి, భూపాల్, వెంకటరెడ్డి, రామ్ రెడ్డి, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రంరెడ్డి సహా పలువురు నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మెడిసిటీలో సైబర్ సెక్యూరిటీ, మహిళా రక్షణపై ఈగల్ సెల్ పోలీసుల అవగాహన



**మేడ్చల్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఘనపూర్ లోని మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో నార్కొటిక్స్, సైబర్ సెక్యూరిటీ, మహిళా రక్షణ లపై తెలంగాణా రాష్ట్ర ఈగల్ పోలీస్ విభాగం వారు నిర్వహించిన అవగహాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల క్రయ విక్రయాలు వాటి వినియోగాన్ని నివారించడమే లక్ష్యంగా పని చేస్తున్న ఈగల్ పోలీస్ విభాగం బుధవారం మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆవరణలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈగల్ విభాగం సూపరిండెంట్ పి సీతారాం నేతృత్వంలో కె.సైదులు, డిప్యూటీ సూపర్నింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఈగల్ పోలీసు విభాగం ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్, పి శ్రీనివాసరావు ఈగల్ పోలీసు విభాగం వారు నార్కొటి...

## కొత్తూరు మాంటిస్సోరి విద్యార్థులు జయకేతనం

విద్యార్థి ఆయుష్ 567/600

అంజలి 566/600,సహస్ర 563/600,ఆచిత్య 555/600, శ్రీపూర్వి 551/600







**కొత్తూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కొత్తూర్ పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మేడం హై స్కూల్ దూసుకుపోతుంది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కొత్తూరు మండలంలో రెండో స్థానంలో నిలదొక్కుకున్నారు. పాఠశాల చెందిన ఐదుగురు విద్యార్థులు ఆయుష్ 567/600,అంజలి 566/600,సహస్ర 563/600,ఆచిత్య 555/600, శ్రీపూర్వి 551/600 విద్యార్థినిలు మంచి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని మాంటిసోరి హై స్కూల్ కరస్పాండెంట్ జండగూడెం సుదర్శన్ గౌడ్ తెలిపారు. మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని వారు పేర్కొన్నారు. కొత్తూర్ పట్టణంలో వరుస విజయాలతో దూసుకుపోతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహణ

సేంద్రీయ వ్యవసాయం, పంటల వివిధీకరణపై అవగాహన



**మొయినాబాద్: ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలంలోని చిలుకూరు గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త కిరణ్ బాబు, ఎంఎస్సీ విద్యార్థి వినయ్, వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ ఎన్. సునీల్ కుమార్ హాజరై రైతులకు పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై సూచనలు చేశారు. ముఖ్యంగా పంటల వివిధీకరణ ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. యూరియా వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచాలని సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు ఇచ్చే పంటల సాగుపై కూడా వివరణ ఇచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంటలలో వస్తున్న తెగుళ్లు, ఎరువుల వినియోగం తదితర అంశాలపై తమ సందేహాలను నిపుణుల ముందుంచారు. వాటికి శాస్త్రవేత్తలు సమగ్ర సమాధానాలు ఇస్తూ రైతులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ బడుల్లో అత్యద్భుతమైన ఎస్ఎస్సి ఫలితాలు

570 మార్కులతో మొదటి స్థానంలో కావలి దివ్య

425 మంది విద్యార్థులకు 385 మంది ఉత్తీర్ణత

ప్రభుత్వ బడుల్లో 91 శాతం ఉత్తీర్ణత

విద్యార్థులను ప్రశంసించిన ఎంఈఓ పాండురంగారెడ్డి



**యాచారం, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** ఎస్ఎస్సి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ ఏడాది జరిగిన ఎస్ఎస్సి పరీక్షల్లో అత్యద్భుతమైన ఫలితాలు సాధించారు. బుధవారం ప్రకటించిన ఫలితాలలో మండలంలోని 12 జడ్పీ హైస్కూల్ లలో విద్యార్థులు తమ సత్తాను చాటారు. నందివనపర్తి జెడ్పీ హైస్కూల్లో కావలి దివ్య 570 మార్కులు సాధించగా జడ్పీ హైస్కూల్ మాల్ కు చెందిన అరవింద్ 476 మార్కులు సాధించారు. జడ్పీ హైస్కూల్ గుణగల్ లో ఏ సింధు 503 మార్కులు, చింతపట్లలో సాయి బాలాజీ సాగర్ 524, మేడిపల్లి నక్కర్తలో సుష్మ 559, యాచారంలో నచ్చిమ కాటున్ 558, చింతుల్లలో సాయి చరణ్ 525, నల్లవెల్లిలో మహేష్ 552, కొత్తపల్లిలో మధుకర్ 488, కేజీబీవీ యాచారంలో సమత 536, కురుమిద్దలో ఇందు 490, టీజీ మోడల్ స్కూల్ గుణగల్ లో నక్షత్ర 548 అత్యధిక మార్కులు సాధించారు. 12 హై స్కూల్లలో 525 మంది పరీక్షలు రాయగా 385 మంది ఉత్తీర్ణులు అవ్వగా 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరినీ ఎంఈఓ పాండురంగారెడ్డి అభినందించి ప్రశంసించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎక్‌మామిడిలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం నవాబుపేట మండల పరిధిలోని ఎక్‌మామిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ శారదాంబ, శ్రీ వినాయక విగ్రహాలతో పాటు నాగదేవతలు, గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. నూతన ఆలయంలో ఏర్పాటు చేసిన యజ్ఞహోమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు. గ్రామ ప్రజలు ఐక్యంగా ఉండి ఆలయ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ జెడ్పీటీసీ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

– తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి.

**తలకొండపల్లి, ఏప్రిల్29 (ప్రజాజ్యోతి);** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు అనేక సంక్షేమాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తలకొండపల్లికి పిఏసిఎస్ మాజీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహాలు పేర్కొన్నారు.తలకొండపల్లి మండల కేంద్రం పడకల గ్రామంలో విలేకరుల సమావేశంలో బుధవారం వారు మాట్లాడుతూ కేటీఆర్ మరియు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ కల్వకుర్తికి అభివృద్ధి ప్రదాత అయిన కసిరెడ్డి నారాయణరెడ్డిపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరోజు కూడా రైతుల ధాన్యాలు కొనలేదని కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాతనే యాసంగిలో కూడా రాష్ట్ర ప్రభుత్వము మొక్కజొన్నలు వడ్లు,సన్ ఫ్లవర్ కొనుగోలు చేసి రైతుల అభివృద్ధికి పాటుపడుతుందని వారు అన్నారు.ఒక వర్షాకాలంలోనే తలకొండపల్లి మండలంలో ఒక లక్ష 11 కింటల్లా మక్కా జొన్న కొనుగోలు చేసిన ఘనత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి,నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవికి దక్కుతుందని వారు అన్నారు.సకాలంలో వారు స్పందించి కావాల్సిన సంచులు మరియు అన్నిటికీ సహాయ సహకారాలు అందించి కొనుగోలు చేశారని వారు తెలిపారు.తలకొండపల్లి మండలంలో కరెంటు లేక ఏదో ఒక వరి చేను గాని మొక్కజొన్న చేలు గాని ఎండిపోలేదని బోరు బావులలో నీరు లేక పోతేనే కొందరి పంటలు ఎండిపోయాయని వాటిని సాకుగా చేసుకొని ప్రభుత్వంపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తలకొండపల్లి మండలానికి ఇంటిగ్రేటెడ్ హై స్కూల్,బీటీ రోడ్లు,ఇందిరమ్మ ఇండ్లు,రుణమాఫీ రైతులకు కావాల్సిన స్ప్రింక్లర్స్,డ్రిప్పు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేశారని వారు తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల పంటలు కొనుగోలు చేయక చేతులెత్యారని వారు దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్.ఎండి అజీమ్,శ్యాంసుందర్ రెడ్డి,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీశైలం,మాజీ ఎంపిటిసి రమేష్,బ్లాక్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ,మైనార్టీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.






తెలుగుదేశం పార్టీ పోలిటీ బ్యూరో సభ్యుడిగా మరోసారి నియమితులైన బక్కని నర్సిములు గారు.

ఈరోజు ప్రమాణ స్వీకారం

# తయారీ రంగం కుదేలు

**న్యూఢిల్లీ :** దేశీయ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) వృద్ధిరేటు గత నెలలో 5 నెలల కనిష్ఠానికి పతనమైంది. మార్చిలో 4.1 శాతానికే పరిమితమైంది. తయారీ రంగంలో ప్రగతి మందగించడమే ఇందుకు కారణమని మంగళవారం విడుదలైన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. ఇక అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నీరసించిన విద్యుత్తు రంగం కూడా ఐఐపీ వృద్ధికున్న అవకాశాలను దెబ్బతీసింది.



**నిరుడు అక్టోబర్ తర్వాత..**

గత ఏడాది అక్టోబర్‌లో ఐఐపీ వృద్ధిరేటు 0.5 శాతంగానే ఉన్నది. మళ్లీ ఆ తర్వాత ఈ ఏడాది మార్చిలోనే తక్కువగా నమోదైంది. అంతకుముందు నెల ఫిబ్రవరిలో 5.1 శాతంగా ఉన్నట్టు జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) లెక్కలు చెప్తున్నాయి. నిజానికి మొదట్లో 5.2 శాతంగా దీన్ని అంచనా వేశారు. ఆ తర్వాత సవరించారు. అయినప్పటికీ నెల రోజుల్లో 1 శాతం వృద్ధి క్షీణించినైట్టెంది. ఇక నిరుడు మార్చిలో ఐఐపీ ప్రగతి 3.9 శాతంగా ఉన్నది. దీన్నిబట్టి చూస్తే ఏడాది కాలంలో స్వల్పంగానే పెరిగినైట్టెంది. ఇదిలావుంటే ఐఐపీలో మెజారిటీ వాటా కలిగిన తయారీ రంగం కార్యకలాపాలు ఈ మార్చిలో 4.3 శాతం వృద్ధిని చూపుతున్నాయి. మొత్తం 23 ఇండస్ట్రీ గ్రూపుల్లో 9 ప్రతికూల వృద్ధిలోనే ఉన్నాయి. అలాగే విద్యుత్తు రంగంలో వృద్ధిరేటు 7.5 శాతం నుంచి 0.8 శాతానికి దిగజారింది. దీంతో తయారీ రంగం కార్యకలాపాలు పెద్దగా పెరుగకపోవడం, విద్యుత్తు రంగం మందగమనం దిశగా నడువడం.. ఐఐపీ వృద్ధిని ప్రధానంగా అడ్డుకున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే మైనింగ్ రంగంలో ఉత్పాదకత 1.2 శాతం నుంచి 5.5 శాతానికి ఎగసినా ఫలితం లేకపోయిందని అంటున్నారు. ఇక గత ఆర్థిక సంవత్సరం (2025-26) మొత్తంగా చూసినైట్టెతే ఐఐపీ వృద్ధి స్వల్పంగా పెరిగింది. 4.1 శాతంగా ఉన్నది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2024-25) ఇది 4 శాతంగా ఉన్నట్టు తాజా గణాంకాలు చెప్తున్నాయి.

**యుద్ధం ప్రభావం..**

గల్ఫ్ యుద్ధం.. భారత్‌ను గట్టిగానే ప్రభావితం చేస్తున్నది. దేశీయ ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. అందులో ఎక్కువ భాగం సౌదీ, ఖతార్, కువైట్, యూఏఈ తదితర మిడిల్ ఈస్ట్ దేశాల నుంచే వస్తున్నది. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో ఆయా దేశాల్లో ముడి చమురు, గ్యాస్ ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. అమెరికాకు అండగా ఉంటున్నాయని ఇరాన్ పొరుగు దేశాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నది. ఇప్పటిదాకా జరిగిన దాడుల్లో ఆయా దేశాల్లోని చమురు ఉత్పాదక కేంద్రాలు తీవ్రంగానే దెబ్బతిన్నాయి. దీనికితోడు హార్ముజ్ జలసంధిలో రవాణాకు ఇబ్బందులు తలెత్తడం.. భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని తెచ్చిపెడుతున్నది. డిమాండ్‌కు తగ్గ చమురు, సహజ వాయువు సరఫరా లేక.. అనుబంధ రంగాలు కుదేలవుతున్నాయి. పెరిగిన రవాణా వ్యయంతో వివిధ వస్తూత్పత్తుల తయారీ ఖర్చులు పెరిగి.. మార్కెట్‌లో అమ్మకాలను దెబ్బతీస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. ఉత్పాదక రంగంలో అన్నింటికీ ఆయిల్ జీవనాధారం కావడంతో.. మందగమనం ఛాయలు అలుముకున్నాయి. మొత్తానికి 2 నెలలుగా జరుగుతున్న వార్ (ఈ ఏడాది ఫిబ్రవరి 28న మొదలైంది)తో భారతీయ వ్యాపార, పారిశ్రామిక రంగాలు దిగాలుపడ్డాయి.

# ఒపెక్ నుంచి యూఏఈ ఔట్.. భారత్‌కు మేలే!

అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో కీలక మార్పు చోటు చేసుకుంది. ముడిచమురు ఉత్పత్తి చేసే దేశాల కూటమి 'ఒపెక్' నుంచి వైదొలుగుతున్నట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రకటించడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ పరిణామం చమురు ధరలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే ఆందోళనల మధ్య భారతదేశం తన ఇంధన వనరులపై దృష్టి సారించాలని అదానీ గ్రీన్ ఎనర్జీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాగర్ అదానీ స్పష్టం చేశారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన 'ది ఎకనామిస్ట్ ఇంపాక్ట్ రెసిలెంట్ ఫ్యూచర్స్ సమ్మిట్'లో ఆయన ప్రసంగిస్తూ గ్లోబల్ మార్కెట్లలో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్‌కు ఇది సానుకూల పరిణామంగా మారే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. 1960లో ఏర్పాటైన ఒపెక్ అంతర్జాతీయంగా చమురు ధరలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం 12 దేశాల సభ్యత్వం ఉన్న ఈ కూటమిలో యూఏఈ 1967 నుంచి (మొదట అబుదాబిగా, తర్వాత 1971 నుంచి యూఏఈగా) కీలక భాగస్వామిగా ఉంది. మే 1 నుంచి యూఏఈ ఈ కూటమి నుంచి వైదొలుగుతుందన్న నిర్ణయం చమురు సరఫరా, ధరలపై ఒపెక్‌కు ఉన్న పట్టును బలహీనపరిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. 'యూఏఈ నిర్ణయం ప్రపంచ చమురు మార్కెట్లను అతలాకుతలం చేస్తుందా లేదా స్థిరీకరిస్తుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది. అయితే, భారత్-



యూఏఈల మధ్య ఉన్న అసాధారణ భౌగోళిక రాజకీయ సంబంధాలు, నాయకత్వాల మధ్య ఉన్న పరస్పర నమ్మకం దృష్ట్యా ఇది భారత్‌కు మేలు చేస్తుందని భావిస్తున్నాను' అని అదానీ గ్రీన్ ఎనర్జీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాగర్ అదానీ అన్నారు. యూఏఈ తన వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాల కోసం ఒపెక్ నుంచి బయటకు వచ్చినప్పటికీ మార్కెట్‌ను ఒక్కసారిగా ప్రభావితం చేసే అవకాశం లేదు. క్రమంగా చమురు ఉత్పత్తిని పెంచడం ద్వారా తన మార్కెట్ వాటాను పెంచుకోవాలని యూఏఈ భావిస్తోంది. ఈ అనిశ్చితి కాలంలో దేశీయంగా ఇంధన వనరులను బలోపేతం చేసుకోవడమే భారత్‌కు అత్యంత కీలకమైన రక్షణ కవచం.

## ఇంధన దాహం.. జల వినాశం!

భారతదేశం ఇంధన స్వయంసమృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపి విదేశీ ముడి చమురు దిగుమతులను తగ్గించుకోవాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. అయితే, ఈ గ్రీన్ ఎనర్జీ ప్రస్థానం దేశాన్ని మరో పెను ప్రమాదంలోకి నెట్టేస్తోందా? అనే ప్రశ్న ప్రస్తుతం పర్యావరణవేత్తలను వేధిస్తోంది. ఒక లీటరు ఇథనాల్ తయారీకి దాదాపు 10,000 లీటర్ల నీరు ఖర్చవుతోందన్న వాస్తవం ఇప్పుడు దేశ జల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది.




**బియ్యం నుంచి ఇంధనం**

ప్రభుత్వం 2024-25లో ఇథనాల్ ఉత్పత్తి కోసం 52 లక్షల టన్నుల బియ్యాన్ని కేటాయించింది. రాబోయే 2025-26 నాటికి ఈ లక్ష్యాన్ని 90 లక్షల టన్నులకు పెంచాలని యోచిస్తోంది. ఇందుకు సంబంధించి ఆహార సరఫరా శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందే విరిగిన బియ్యం వాటాను 25% నుంచి 10%కి తగ్గించనున్నారు. దీనివల్ల మిగిలిన బియ్యాన్ని నేరుగా ఇథనాల్ తయారీ డిస్టిలరీలకు మళ్లిస్తారు. అయితే, ఆహార భద్రత కంటే ఇంధన అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వడంపై కొంత విమర్శలు వ్యక్తమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా.. చదువుకు దగ్గరగా ఉండాలి

**ఆదిలాబాద్ :** బాలల రక్షణ, వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా టీనేజ్ గర్భాల నివారణ, ఎలోప్‌మెంట్, డ్రగ్స్ నివారణ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత "డ్రగ్స్‌కు దూరంగా – చదువుకు దగ్గరగా" ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టీనేజ్ గర్భాలు, బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటుందని, ఇలాంటి అనర్థాలపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు, కేసుల బారిన పడకుండా పాఠశాలల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న బాలల కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్.డా.జైసింగ్ రాథోడ్, డా. సాధన,ప్రిన్సిపల్ లలిత, ఇతర అధికారులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## భైంసాలో చలివేంద్రం ప్రారంభం

**నిర్మల్-భైంసా :** వేసవి వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ రావుల సువర్ణ పోశెట్టి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం సేవా కార్యక్రమాల్లో అత్యంత ముఖ్యమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి,కౌన్సిలర్లు,స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ :** ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా సహా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాను అరికట్టాలన్నారు. అధికారులు ఇసుక అక్రమ రవాణాపై నియంత్రణ ఉంచాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక అమ్మకాలు జరగాలని అన్నారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణా నియంత్రణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కు సంబంధించి ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి, సిపిఓ జీవరత్నం, ఏడి మైన్స్ హరి ప్రసాద్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహ మూర్తి, తహసిల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాకు సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.

**నిర్మల్ :** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువతకు ఉద్యోగ కల్పన కొరకు ఏర్పాటు చేసిన జాబ్ మేళా గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో, బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీన ఆదిలాబాద్ లో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళాలో అర్హులైన నిరుద్యోగ యువత పాల్గొనవచ్చునని అన్నారు. పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లేదా వెబ్ సైట్ ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చునని అన్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com